నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
శుక్రవారం 21 ఫిబ్రవరి 2025 | పేజీలు 8



## ఉగాది నాటికి పథకాలు
# మరింత చేరువ కావాలి

### కలెక్టర్, ఎస్పీల వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్

బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలను సజావుగా నిర్వహించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. గురువారం అమరావతి సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ, పి4 సర్వే, ఎం.ఎస్.ఎం.ఇ సర్వే, వాట్సాప్ గవర్నెన్స్ తదితర కార్యక్రమాలపై కలెక్టర్, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో మార్చి 1 నుండి మార్చి 15 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతాయని, రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు, రాష్ట్రంలో మార్చి 18 ఉగాది నాటికి పి4 కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోబోతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను ఐవిఆర్ఎస్ ద్వారా, క్యూఆర్ కోడ్‌ల

మిగతా 3లో

# ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించాలి

### రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి
### జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించేలా మరింత దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. ఈ దిశగా రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. వచ్చే ఖరీఫ్ వ్యవసాయ సీజనుకు కార్యాచరణ ప్రణాళికపై గురువారం ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో వ్యవసాయం, ఉద్యానవనం, ప్రకృతి సేద్యం, డిఆర్‌డిఏ అధికారులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయంలో రసాయనాల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. మారిన జీవన శైలి వలన ఆరోగ్యం దెబ్బ తింటున్నదని, ఈ పరిస్థితిలో మార్పు తీసుకురావడానికి ఆహారమే ఔషధంగా పనిచేయాల్సి ఉంటుందన్నారు. ప్రకృతి సేద్యం ద్వారా వచ్చిన ఉత్పత్తులే దీనికి ముఖ్య ప్రత్యామ్నాయమని

మిగతా 3లో

# పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### ఈనెల 23న గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు
### మార్చి ఒకటిన ఇంటర్, 17న పది పరీక్షలు
### పరీక్షా కేంద్రాల్లో సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
### వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్





ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో గ్రూప్-2, ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు కలెక్టరు ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. గ్రూప్ - 2, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టరుతో పాటు జాయింట్ కలెక్టరు ఆర్. గోపాలకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, భద్రత, తనిఖీల విషయంలో ఎంత మాత్రం నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు.

ఏపిపిఎస్‌సి నిర్వహించే గ్రూప్ -2 మెయిన్సు పరీక్షలు జిల్లాలోని 7 సెంటర్లలో ఈ నెల 23వ తేదీన జరుగనున్నాయి. ఉదయం, మధ్యాహ్నం సమయాలలో జరిగే ఈ పరీక్షలలో 4,544 మంది అభ్యర్థులు హాజరు కాబోతున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు ఇప్పటికే పూర్తి చేసారు. సిఎస్ నిర్వహించిన వివి కాన్ఫరెన్సులో ఏపిపిఎస్‌సి అధికారులు కూడా పాల్గొన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ఏమైనా సందేహాలు వుంటే నివృత్తి చేయడం కోసం కలెక్టరేట్‌లో 8801188046 నెంబరుతో కంట్రోల్ రూం ఏర్పాటు చేసారు. ఈ వీడియో కాన్ఫరెన్సుకు ముందుగా ఏపిపిఎస్‌సి అధికారులు, లైజనింగ్ ఆఫీసర్లతో జాయింట్ కలెక్టరు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

**ఇంటర్మీడియట్ పరీక్షలు ఇలా...**

మార్చి ఒకటో తేదీ నుంచి 20వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల కోసం జిల్లాలో 67 సెంటర్లను అధికారులు ఏర్పాటు చేసారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు కలిపి 42,439 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు 3 సిట్టింగ్ స్క్వాడ్స్, మరో 3 ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేసారు. రాష్ట్ర కార్యాలయం నుంచి ఇద్దరు పరిశీలకులు కూడా వస్తున్నారు. పరీక్షల నిర్వహణ కోసం 24 గంటలు పనిచేసేలా జిల్లాస్థాయిలో 08592-281275 నెంబరుతో కంట్రోల్ రూం ఏర్పాటు చేసారు.

**టెన్త్ పరీక్షలు ఇలా....**

మార్చి 17 నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పబ్లిక్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని డిఆర్వో బి.చినఓబులేసు చెప్పారు. గురువారం ఆయన అధ్యక్షతన సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ప్రకాశం భవనంలో ప్రత్యేక సమావేశం

మిగతా 3లో



### అసభ్యకర, రెచ్చగొట్టే పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు
### జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ హెచ్చరిక

# సోషల్ మీడియాపై పోలీసుల నిఘా

ఒంగోలు, మేజర్‌న్యూస్ : వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్, యూట్యూబ్, ఎక్స్ (ట్విట్టర్), ఇతర సోషల్ మీడియాలో ఇతరులను కించపరిచేలా అసభ్యకరమైన, అనైతిక, అవమానకరరీతిలో పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ హెచ్చరించారు. గురువారం ప్రకటన ద్వారా పలు విషయాలు సూచించారు. సామాజిక మాధ్యమాల్లో సమాజంలోని వ్యక్తులపై, సంస్థలపై గాని హేయమైన, జుగుప్సాకరమైన పదజాలంతో ఫొటోలు, వీడియోలు మార్ఫింగ్, ట్రోలింగ్ చేసినా, వ్యక్తిగత దూషణలు, బెదిరింపులు, ఇతరులను శరీర భాగాల గురించి అసభ్య పదజాలంతో సంబోధించి కించపరచటం (బాడీ షేమింగ్), కించపరిచే వ్యాఖ్యలు చేస్తే బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇతరుల మనోభావాలు, మానాభిమానులు దెబ్బతినేలాగానీ కుల, మత, రాజకీయ వర్గాల మధ్య విద్వేషాలు రగిల్చేలా, మతపరమైన, సున్నిత అంశాల్లో వదంతులు, అవాస్తవాలు ప్రచారం చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించేలా పోస్టులు పెట్టరాదన్నారు. సోషల్ మీడియాలో అసభ్యకరమైన, హేయమైన, విద్వేషకర పోస్టులు చేసే వారిపై, నిజానిజాలు తెలుసుకోకుండా వివాదాస్పద విషయాలు లేదా తప్పు దారి పట్టించే ఫేక్ న్యూస్ పెట్టినా షేర్ చేసే వారిపై, అసభ్యకర పోస్టులు పెట్టడానికి

మిగతా 3లో




విలువతో కూడిన విద్యను అభ్యసించాలి: మంత్రి స్వామి

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### నగరంలో పర్యటించిన కమిషనర్ వెంకటేశ్వరరావు

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగర కమిషనర్ వెంకటేశ్వరరావు గురువారం విస్తృతంగా పర్యటించారు. ముందుగా ఊరచెరువులో కొత్త కూరగాయల మార్కెట్‌లో పర్యటించి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అక్కడ ఉన్న క్యాంటీన్‌ను పరిశీలించి అక్కడ ప్రజలకు అందజేస్తున్న టిఫిన్ నాణ్యతను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత కొత్త కూరగాయల మార్కెట్‌లో నగరపాలకసంస్థ రెవెన్యూ, పట్టణ ప్రామాణిక విభాగపు అధికారులతో తిరిగి, మార్కెట్‌లో దుకాణాలు

మిగతా 3లో



## నారా లోకేష్‌ను కలిసిన ముప్పలనేని



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, వారి తనయుడు యువ పారిశ్రామికవేత్త ముప్పల నేని శేషు సుమంత్ గురువారం రాజధాని అమరావతి లో ఆంధ్రప్రదేశ్ ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆంధ్రప్రదేశ్‌లో లక్షలాది ఉద్యోగాల కల్పన, విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలె ధ్యేయంగా వారు చేస్తున్న కృషిని అభినందించినట్లు ముప్పలనేని పత్రికా ప్రకటనలో తెలియజేశారు. మంత్రి నారా లోకేష్ బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ కీర్తిశేషులు ముప్పలనేని శేషగిరిరావు ఆంధ్రప్రదేశ్ లోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలో బాపట్ల ఒకటిగా చేసిన కృషిని గుర్తు చేస్తూ ఇంజనీరింగ్ కాలేజీ విద్యకు ఆధునికతను జోడిస్తూ కాలేజీని అభివృద్ధి చేయవలసిందిగా దానికి ప్రభుత్వపరంగా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలియజేశారు.

## ఉపాధ్యాయ సంఘం నేత మాదాసు శేషగిరిరావు మృతి



బాపట్ల, మేజర్‌న్యూస్: మున్సిపల్ హైస్కూల్ ఉపాధ్యాయుడిగా పనిచేసి పదవి విరమణ పొందిన మాదాసు శేషగిరిరావు(79) గురువారం తెల్లవారు జామున మృతి చెందారు. ఆయన మూడున్నర దశాబ్దాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ విద్యార్థుల అభివృద్ధికి కృషి చేశారు. ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం లో రాష్ట్రస్థాయి నాయకుడిగా, జిల్లా నాయకుడిగా అనేక పదవులను నిర్వహించి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా అలుపెరగని పోరాటం చేశారు. ఎందరో విద్యార్థులు, ఉపాధ్యాయులకు మార్గదర్శకంగా ఉన్నారు. ఆయన కు భార్య మాదాసు నాగరతమ్మ, కుమారులు వెంకటేశ్వరరావు, మురళి, కుమార్తె లక్ష్మి ఉన్నారు. పట్టణంలోని ఎస్ ఎన్ పి అగ్రహారం స్వగృహం లో ఆయన భౌతిక కాయానికి పలువురు ఉపాధ్యాయులు , బంధువులు, స్నేహితులు పూలదండలతో నివాళులు తెలిపి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## మద్దతు ధరకు కందులు కొనుగోలు



అద్దంకి, మేజర్‌న్యూస్: కందులు మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నట్లు మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ కరుణ శ్రీ తెలిపారు. నాగులపాడు సొసైటీ లో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ కందులు క్వింటాల్ కు 7550 ప్రభుత్వం చెల్లిస్తుందని, తేమ శాతం 12 లోపు ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకట కృష్ణ మాట్లాడుతూ ఈ పంట లో నమోదైన రైతులకు రైతు సేవా కేంద్రం వద్ద గ్రామ వ్యవసాయ సహాయకు లు రిజిస్ట్రేషన్ చేసి, షెడ్యూల్ చేస్తారని తెలిపారు. బస్తా లు ప్రభుత్వమే సరఫరా చేస్తుందని అన్నారు. రైతులు అందరూ ప్రభుత్వ మద్దతు ధరకు పంటను అమ్ము కోవాలని సూచించారు. కార్యక్రమంలో వేర్ హౌస్ మేనేజ ర్ రాంబాబు, ఎన్. సి. సి.ఎఫ్. అసిస్టెంట్ మేనేజర్ మనో జ్, ఎన్.సి. ఎం.ఎల్ క్వాలిటీ ఇన్స్పెక్టర్ గోవింద్ పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు 5 అంశాలపై శిక్షణ



కొల్లూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడి కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి కార్యక్రమంలో భాగంగా మూడవరోజు ఐదు అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించినట్లు రిసోర్స్ పర్సన్ సిహెచ్ సుధాకర్, సిహెచ్ శ్రీనివాస్‌రావు తెలిపారు. గురువారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో సూపర్వైజర్ ఫజరున్నిసా ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం జరిగింది.

## ఆలపాటి గెలుపు యువత భవితకు మలుపు: గ్లోరి యానెట్ సొపాటి



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశానుసారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సంగుపాలెంలో ఆలపాటి రాజా విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం చేశారు పిట్టలవానిపాలెం మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరీ యానెట్ సొపాటి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 27న జరుగునున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మన కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మన అమూల్యమైన ఓటు ప్రాధాన్యత 1 ని ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ఎదురు బాక్సులో 1 అంకెను వేసి ఉమ్మడి కూటమి అభ్యర్థిని ఘన విజయంతో గెలిపించుకుందామని కోరమని తెలిపారు. బాపట్ల నియోజకవర్గ యువతకు గొప్ప మేలు జరుగుతుందని, యువతకు విద్య ఉద్యోగ,ఉపాధి అవకాశాల మెండుగా ఉంటాయని వీటితో పాటుగా ఇప్పటికీ రాజకీయాలలో యువతకు ప్రాధాన్యత కల్పించారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో యువత రాణించాలని, ఏఐ ని ఉపయోగించాలని ఈ సందర్భంగా కోరారు. కావున మన అమూల్యమైన ఓటు ప్రాధాన్యత 1 ని ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు వేసి అఖండ మెజారిటీ చేకూర్చాలని కోరారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు కడియాల ప్రసాద్, వెంకటస్వామి, దానయ్య, నారజాల శీను, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూచినపూడిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముమ్మరం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఈనెల 27వ తేదీన జరుగునున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు మరియు నియోజకవర్గ టిడిపి నాయకుడు అనగాని శివప్రసాద్ సారథ్యంలో గురువారం కూచినపూడి పంచాయితీలోని నాయకులు పర్యటించి ఎన్నికల ప్రచారం ముమ్మురలను చేశారు. పంచాయితీలో ఓటు ఉన్న ప్రతి పట్టబద్రుల కుటుంబాన్ని కలిసి మాట్లాడారు మంచి వ్యక్తి అందరికీ అందుబాటులో ఉండే నాయకుడు మాజీ మంత్రివర్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి ఓటు వేయవలసిందిగా అభ్యసించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు నల్లపాటి ఎల్లయ్యతోపాటు రేపల్లె నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు కొలసాని రాము, ఎంపీటీసీలు రామారావు, సురేంద్ర, కేశన ఎల్లారయ్యా, శ్రీనివాస రావు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో పనులు కల్పించాలి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రతి గ్రామ పంచాయితీలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డు ఉన్న ప్రతి వారికి పని కల్పించాలని ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి ఆదేశించారు. ఈ సందర్భంగా గురువారం మండలంలోని ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లతో మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎవరైనా పని కల్పించాలని కార్యాలయానికి వచ్చినప్పుడు వారి పేర్లు నమోదు చేసుకుని వారికి జాబ్ కార్డు మంజూరు చేసి వారికి పని విధంగా చూడాలని అంతేకాక ఈ ఉపాధి హామీ పనులలో ఎలాంటి అవకతోకలు జరిగిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ పనికి వచ్చేటప్పుడు తమ వెంట జాబ్ కార్డులు మరియు పనికి సంబంధించిన పనిముట్లు త్రాగునీటిని వెంట తెచ్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఫామ్ పొండు (ఇంకుడు గుంటలు) ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జయచంద్ర, టి ఏ జాఫర్, మండలంలోని అన్ని పంచాయితీలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## బిఇసిలో రెండు రోజుల డీప్ లెర్నింగ్ కార్యశాల



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి కృషి చేస్తోంది అని తెలియజేశారు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నజీర్ షేక్. ఇందులో భాగంగానే ఏఐ/ఎంఎల్ మూడవ సంవత్సరం విద్యార్థుల కోసం రెండు రోజుల పాటు డీప్ లెర్నింగ్ విత్ టెన్సర్ ఫ్లో, కేరస్ అనే అంశంపై కార్యశాలను నిర్వహి స్తున్నారు. ఫిబ్రవరి 20, 21 తేదీల్లో జరుగుతున్న ఈ కార్య శాలకు డాక్టర్ కె. ఆదినారాయణ రెడ్డి రిసోర్స్ పర్సన్ గా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ షేక్ నజీర్ మాట్లాడుతూ విద్యార్థుల కెరీర్ అవకాశాలను పెంచే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులు వీటిని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి మువ్వా రాజేష్ బాబు డీప్ లెర్నింగ్, టెన్సార్‌ఫ్లో, కెరాస్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి చంద్రమోహన్ దేశాభివృద్ధికి నైపుణ్యం కలిగిన ఇంజనీర్ల అవసరాన్ని నొక్కి చెప్పారు.ఈ కార్యశాల విద్యార్థులకు ఎంతో ఉపయో గకరంగా ఉంటుందని, వారి ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచడానికి సహాయపడుతుందని కళాశాల యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఒలంపియాడ్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ



అద్దంకి, మేజర్‌న్యూస్: అల్ ఇండియా క్యాట్ ఒలంపియాడ్ (నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్)లో అద్దంకి పట్టణం లో గల శ్రీ చైతన్య టెక్నో పాఠశాల విద్యార్థులు అత్యధిక ప్రతిభ కనబరిచారు. 47 మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను చూపారు. పాఠశాల ఆవరణలోప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం గురువారం జరిగింది. 47 మందిలో 6 గురు నగదు బహుమతిని అందుకున్నారు. 6వ తరగతికి చెందిన తోట సిద్దార్థ, కే మురళి, 7వ తరగతికి చెందిన తోట రోహిత వెంకట మధురియే, 8వతరగతికి చెందిన బైరపునేని హర్షితా చౌదరి, సత్యజయదీప్, నాగసూరి సాత్విక లకు పాఠశారం ప్రదానోపాధ్యాయులు కె. రవీంద్రబాబు నగదు చెక్ ను మరియు మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లను అందజేసి అభినందనలు తెలిపారు. మిగిలిన విద్యార్థులలో 25 మందికి మెడల్స్ మరియు మెరిట్ సర్టిఫికెట్స్,16 మంది కి సర్టిఫికెట్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం అంజయ్య, ఆర్.ఐ అనీల్ కుమార్, కోఆర్డినేటర్ శ్రీనివాసరావు వైస్ ప్రిన్సిపాల్ అంజూమ్, డీన్ కోటయ్య, సి బ్యాచ్ ఇంచార్జ్ గిరిబాబు, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భక్తుల సౌకర్యార్థం కోసం రహదారులు శుభ్రం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఈనెల 26వ తేదీ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నిజాంపట్నం పంచాయతీ శివారు గోకర్ణ మఠం గ్రామంలో ఉన్న శివాలయానికి ఇతర ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు దర్శనానికి రానున్న సందర్భముగా వారి సౌకర్యార్థం కోసం ఆటంకం కలగకుండా ఉండేందుకు శివాలయానికి వెళ్లే రదారులపై నెలకొన్న పిచ్చి చెట్లు, ముళ్లపదలను, జెసిపి సహాయంతో తొలగించి శుభ్రం చేస్తున్న నిజాంపట్నం పంచాయతీ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆక్స్‌ఫర్డ్ పాఠశాలకు జాతీయస్థాయిలో గుర్తింపు



నగరం, మేజర్‌న్యూస్ : మండల పరిధి లోని ఈదుపల్లి ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థులు ఆర్ఓఏ ఇండియా సంస్థ వారు నిర్వహించిన స్కాలర్ ఇంటిగ్రేరియల్ గణితము-విజ్ఞాన శాస్త్రము (సిమ్స్) సీసో, సీమో జాతీయ స్థాయి టాలెంట్ టెస్ట్‌లో విజయకేతనం ఎగురవేశారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ యోనాబాబు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావటం సంతోషంగా వుందన్నారు. ఇటీవల పిట్లవానిపాలెంలోని కేర్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో ఎం. ఋత్విక (ప్రథమ), ఎస్కె ఫిదా (ద్వితీయ) బహుమతులు కైవసం చేసికొన్నారన్నారు. వీరి తోపాటు పాఠశాల విద్యార్థులు కె. మోహ నవిద్య, పి. యశ్విన్ (సిసో, సిమో), ఎం. నేహశ్రీ, ఎస్కె ఫాతిమాలు బహుమ తులు గెలుపొందారన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నాగరాజు, ఉపాధ్యా యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లలు అభివృద్ధికి అంగన్‌వాడీ కార్యకర్తలు కృషి చేయాలి



నగరం, మేజర్‌న్యూస్: విద్యా వ్యవస్థ సమయాల్లో సమూల మార్పులు రానున్నందున, పూర్వ భారీ దశ నుంచే పిల్లలు సమగ్ర అభివృద్ధికి అంగన్‌వాడీ కార్యకర్తలు కృషి చేయాలని స్థానిక మండల విద్యాశాఖాధికారి గంటా వీరాంజనే యులు అన్నారు. గురువారం మండల పరిధి లోని ఉల్లిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన జాతి విద్యా విధానంలో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తల ముగింపు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో డిఆర్‌పీలు సిహెచ్ కోటేశ్వరరావు, కె. నాగమునేశ్వరరావు, లక్ష్మీనారాయణ, అంగన్‌వాడీ సూప ర్వైజరు మంజుల, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెలుగొండ ప్రాజక్టుకు రూ.2వేల కోట్లు నిధులు కేటాయించాలి




యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: వెలు గొండ ప్రాజెక్టుకు రూ.2వేల కోట్లు నిధులు కేటాయించాలని రైతు సంఘం,సిఐటియు డిమాండ్ చేస్తూ గురువారం యర్రగొండపాలెం పట్టణంలోని తహశిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డికెయం రఫీ మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశం తీవ్ర వెనుకబాటుకు గురైన విషయం అందరికీ తెలిసిన విషయం అన్నారు. రైతులు,వ్యవసాయ కూలీల బాధలు వర్ణనాతీతం అని చెప్పారు.ఫ్లోరిన్ నీటి వినియోగం వల్ల రోజు రోజుకు కిడ్నీ బాధితుల సంఖ్య పెరుగుతున్న పశ్చిమ ప్రకాశం అన్నారు. పశ్చిమ ప్రాంత అభివృద్ధి అన్ని వర్గాల ప్రజల సమస్యలకు పరిష్కారానికి ఉన్న ఏకైక మార్గం పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు త్వరగా పూర్తి చేసి నీరు విడుదల చేయడమే అన్నారు.రాష్ట్రాన్ని పరిపాలించిన పాలకులకు వెనుకబడిన పశ్చిమ ప్రకాశం గురించి అవగాహన ఉన్నా కూడా చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లు సామెతగా పాలకుల వ్యవహార శైలి ఉందన్నారు.రాష్ట్రంలోనే అత్యంత తక్కువ ఖర్చుతో గరిష్ట ప్రయోజనాలు చేకూర్చే ఏకైక ప్రాజెక్టు వెలుగొండ ప్రాజెక్టు అన్నారు.కేవలం 2000 కోట్ల రూపాయలు బడ్జెట్లో కేటాయించినట్లయితే వెలుగొండ నీటి విడుదలకు అవకాశం ఉందన్నారు. మొదటి సొరంగం పనులు 100 శాతం పూర్తి అయినాయని, నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లించి,ఫికర్ కెనాల్ మరమ్మత్తులు చేసినట్లయితే ప్రాజెక్టులోకి నీరు వచ్చి చేరుతుందని చెప్పారు.2025 వరద సీజన్ కి నీరు ఇవ్వడానికి అవకాశం ఉందన్నారు. కానీ ప్రభుత్వాలు నిధుల కేటాయించడానికి చిత్తశుద్ధి కొరవడిన కారణంగానే ప్రాజెక్టులో పెద్ద ఎత్తున పెండింగ్ పనులు ఉన్నాయని ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెడుతుందన్నారు. వెంటనే ఈ బడ్జెట్లో 2000 కోట్ల రూపాయలు కేటాయించి నీరు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో 2000 కోట్ల రూపాయలు కేటాయించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వెలుగొండ ప్రాజెక్టు మొదటి సొరంగం పనులు 100 శాతం పూర్తయిందని, రెండవ టన్నెల్ 70 శాతం వరకు పూర్తయిందని పాలకులు చిత్తశుద్ధితో ప్రాజెక్టును వెంటనే నిధులు కేటాయించి పూర్తి చేయాలని అన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశిల్దార్ కార్యాలయంలో అందజేశారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టంగుటూరి సత్యనారాయణ,షేక్ అమీర్ బాషా, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు అందరికీ అందాలి

– ఎంపీపీ గాయం సావిత్రి రెడ్డి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఎంపీడీవో కార్యాలయం నందు గురువారం ఉపాధి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు మాట్లాడుతూ మండలంలో ప్రతి ఒక్కరికి పని కల్పించాలని వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ఫీల్డ్ అసిస్టెంట్లు, టీఏలతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ గాయం సావిత్రి పాల్గొని మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో ప్రతి కలికి వారీ సగటు వేతనం 280 రూపాయలు తగ్గకుండా మార్కింగ్ ఇచ్చి పనిచేయించడం, అలాగే క్యాటిల్ షెడ్ పనులను, సోక్ ఫిట్స్ నీ త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిర్వహించిన కమిటీ మీటింగ్లో పాల్గొని ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు, సలహాలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో డాక్టర్ సందీప్ కుమార్, డాక్టర్ లక్ష్మి భార్గవి, ఏపీఓ వెంకటేశ్వర్లు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హమాలీలకు పెంచిన కూలీల జీవోను వెంటనే విడుదల చేయాలి

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: సివిల్ సప్లై హమాలీలకు పెంచిన కూలీ రేట్ల జీవోను వెంటనే విడుదల చేయాలని గురువారం సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో యర్రగొండపాలెం పట్టణంలోని తహశిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం రఫీ మాట్లాడుతూ ప్రభుత్వ పౌర సరఫరాల గోడౌన్ లో లోడింగ్ అన్లోడింగ్ పని చేస్తున్న హమాలీలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.25 నుండి రూ.27లు కూలీలు పెంచారన్నారు. హమాలీలకు పెంచినట్లు, ప్రభుత్వ జీవో ఇవ్వకపోవడంతో పెంచిన కూలీ రేట్లు అమలు కావడం లేదన్నారు.పెరిగిన రేట్లు 14 నెలలుగా రావడం లేదని అన్నారు. పెరిగిన కూలి రేట్లు మరియు హరియర్స్ జీవోను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెరిగిన కూలీలు హరియర్స్ వెంటనే ఇవ్వాలని లేకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, బాల కాశయ్య, పి.శ్రీను, ఎస్ బాలయ్య, రామాంజనేయులు, అనిల్, వీరాంజనేయులు, మల్లయ్య, నారాయణ, బషీర్ తదితరులు పాల్గొన్నారు.



## పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



**మొదటి పేజీ తరువాయి** జరిగింది. జిల్లాలో మొత్తం 29,602 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయబోతున్నట్లు డిఈవో కిరణ్ కుమార్ చెప్పారు. వీరి కోసం 183 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 9.30 గం. నుంచి మధ్యాహ్నం 12.45 గం. వరకు జరుగుతాయని అన్నారు. పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు 9 ఫ్లయింగ్ స్క్వాడ్స్ ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అదేవిధంగా ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో మార్చి 17 నుంచి నిర్వహించే పదో తరగతి పరీక్షలకు 1,564 మంది, మార్చి 3 నుంచి నిర్వహించే ఇంటర్ పరీక్షలకు 4,175 మంది విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. దీనిపై డిఆర్వో స్పందిస్తూ పరీక్షల నిర్వహణ ప్రక్రియ పూర్తయ్యేంత వరకూ అవసరమైన పోలీసు బందోబస్తు కల్పించాలనీ, పరీక్షలు రాసే అభ్యర్థుల కోసం ఆయా కేంద్రాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలనీ, ప్రశ్నాపత్రాల తరలింపు, విద్యార్థులు ప్రయాణించేందుకు అవసరమైన స్థాయిలో కంటైనర్లు, బస్సులు ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రాలలో తాగు నీరు, పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టాలని, పరీక్షల సమయంలో విద్యుత్ సరఫరాలో ఆటంకం లేకుండా చూడాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ అశోక్ బాబు, డిటిసి సుశీల, డిపివో వెంకట నాయుడు, ఎస్‌టివో అక్కేశ్వరరావు, వైద్య, ఆర్టీసి, మున్సిపల్, విద్యుత్, పోస్టల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నారాయణమ్మ దశదిన కర్మలో అన్నా రాంబాబు

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని అంగం నారాయణమ్మ ఇటీవల కాలంలో మృతిచెందాగా గురువారం దశధిన కర్మకు హాజరై నారాయణమ్మ చిత్రపటానికి గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమనవ్యయకర్త అన్నా రాంబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చెర్లంచర్ల బాలమురళీకృష్ణ పాల్గొన్నారు.



## ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించాలి



**మొదటి పేజీ తరువాయి** చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర విజన్ - 2047 డాక్యుమెంటులో కూడా సౌభాగ్యం, ఆరోగ్యం, సంతోషకరమైన రాష్ట్రం ఆవిష్కరణ లక్ష్యంగా పేర్కొన్నట్లు తెలిపారు. తీసుకుంటున్న ఆహారంపై దృష్టి సారిస్తే మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకోగలుగుతామని కలెక్టర్ చెప్పారు. ఆర్గానిక్ సేద్యాన్ని ప్రోత్సహించడంతో పాటు ఈ ఉత్పత్తులకు అవసరమైన మార్కెటింగ్ కూడా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయాలపై అధికారులు దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్గానిక్ సాగును, ఈ దిశగా తమ ఉత్పత్తులకు లభిస్తున్న ఆదరణ - అనుభవాలను, సాగు చేస్తున్న దేశవాళీ రకాలను పలువురు రైతులు కూడా ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. శ్రీనివాసరావు, జిల్లా ఉద్యాన అధికారి గోపీచంద్, డి.ఆర్.డీ.ఏ. పి.డి.నారాయణ, ఆయా శాఖల డి.పి.ఎం.లు, ఏ.ఓ.లు, హెచ్.వో.లు, ఏ.పి.ఎం.లు పాల్గొన్నారు. ప్రకృతి సేద్యంపై అవగాహన కల్పించేలా రూపొందించిన పోస్టర్లను ఈ సందర్భంగా ఆవిష్కరించారు.

## సోషల్ మీడియాపై పోలీసులు నిఘా

**మొదటి పేజీ తరువాయి** ప్రోత్సహించటం, సహకరించటం వంటివి కూడా చట్టరీత్య నేరమని తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిని పోలీసులు సైబర్ సెల్ లోని సోషల్ మీడియా టిమ్ ద్వారా నిరంతరం గమనిస్తూ ఉంటారని, కావున సోషల్ మీడియాలో పోస్టులు చేసేటప్పుడు జాగ్రత్తగా అప్రమత్తతతో వ్యవహరించాలన్నారు. అవాస్తవ ప్రచారాలను ప్రజలు ఎవ్వరూ నమ్మవద్దని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

## ఉగాది నాటికి ప్రజలకు మరింత చేరువ కావాలి

**మొదటి పేజీ తరువాయి** ద్వారా ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవడానికి చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో అన్నా క్యాంటీన్‌లో అమలు జరుగుతున్న కార్యక్రమాలు దీపం పథకం, ప్రభుత్వ ఆసుపత్రులలో అమలు జరుగుతున్న కార్యక్రమాలను ఐవిఆర్ఎస్ ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అన్ని ప్రభుత్వ సేవలను ప్రజలు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని, సూక్ష్మ చిన్న మధ్యతరగతి పరిశ్రమల సర్వేను మార్చి 25 నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ జె.వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారి పి.ఎర్రయ్య, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



**మొదటి పేజీ తరువాయి** కలిగి ఎవరికైతే వ్యాపారం జరిగేందుకు ఇబ్బంది ఉన్నవారికి వారికి కూడా వ్యాపారం జరిగే విధంగా అక్కడ ఉన్న ఖాళీ ప్రదేశంలో ఏర్పాట్లు చేసేవిధంగా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశాలిచ్చారు. వ్యాపారస్తులు అందరూ కూడా నగరపాలకసంస్థకు చెల్లించవలసిన బకాయిలు మొత్తం చెల్లించాల్సిందిగా కోరారు. అక్కడ జరుగుతున్న రోడ్ డివైడర్ పనులను పరిశీలించి వాటిని తొందరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 37వ డివిజన్‌లో గల ఎన్టీఆర్ పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను డివిజన్ కార్పొరేటర్, ఇతర నాయకులతో కలిసి పరిశీలించారు. కమిషనర్ వెంట రెవెన్యూ ఆఫీసర్ భాస్కర్, రివ్యూ ఇన్స్పెక్టర్లు, 37వ డివిజన్ కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు, డిఈ, ఏఈ, సంబంధిత సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మిస్సింగ్ కేసు నమోదు



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని చందలూరు గ్రామ సచివాలయంలో అగ్రికల్చర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జాన్ గార్డెన్ బుధవారం ఉద్యోగానికి చందలూరుకి వెళ్ళడానికి దర్శి నుండి బయలుదేరి వెళ్ళాడు. కానీ అతను చందాలూరు వెళ్లలేదని అతని పెదనాన్న దర్శి పోలీసు స్టేషన్ లో రిపోర్ట్ ఇవ్వగా ఆయన పిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మురళీ తెలిపారు. అతనికి ఆర్థిక సమస్యలు ఉన్నట్లుగా అందువలన మానసికంగా ఇబ్బంది పడుతూ వెళ్ళిపోయినట్లుగా అనిపిస్తుందని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్ఐ తెలిపారు.

# నేత్రపర్వంగా విష్ణు సహస్రనామ పారాయణం

చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని బస్టాండ్ ప్రాంగణంలో కొలువుదీరిన శ్రీలక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం విష్ణు సహస్రనామ పారాయణం, అర్ధ ఏకహం కార్యక్రమం నేత్రపర్వాంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు గుక్కతిప్పుకోకుండా మహిళలు అర్ధ ఏకహ పారాయణం చదివారు. అనంతరం దేవతామూర్థులకు విశేష పూజలు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు



కమిటీ ప్రతినిధులు ప్రసాద వితరణ చేశారు. అర్చక స్వాములు, నిర్వహణ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామానికి చెందిన సలగల బసవమ్మ అనారోగ్యంతో బాధపడుతున్నారు.సర్జరీకి అవసరమైన వైద్య ఖర్చుల నిమిత్తం లెటర్ అఫ్ క్రెడిట్ చికిత్స కోసం బిల్ ను వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ వో సి రూపం లో రూ.2,04,379 లు మంజూరు చేసి ఉన్నారు.మంజూరు అయిన మొత్తాన్ని సలగల బసవమ్మ కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి,వేమూరు నియోజక వర్గ



శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు ఎల్ వో సి రూపంలో అందించారు.

## ప్రెట్టి మేకోవర్ స్టూడియో, అకాడమిని ప్రారంభించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, మేజర్‌న్యూస్: నరసరావుపేటలో ప్రెట్టి మేకోవర్ స్టూడియో, అకాడమి నూతన బ్రాంచ్‌ను దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రారంభించారు. అనంతరం పూజ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి పాల్గొన్నారు.



# గిరిజనులను గుర్తించిన ఏకైక సీఎం చంద్రబాబు

బాపట్ల, మేజర్‌న్యూస్: డాక్టర్ సాతుపాటి ప్రసన్న శ్రీ విద్య ప్రతిభను గుర్తించి రాజమండ్రి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం కు వైస్ ఛాన్సలర్ గా నియమించిన సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు యానాది హక్కుల పోరాట సమితి ప్రెసిడెంట్ తిరువీధుల శంకర్ ప్రసాద్. బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజనులు గుర్తించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని గతంలో గిరిజనులకు టీ.టీ.సీ, బి.ఈ. డి, లేకుండా షెడ్యూల్ ట్రైబ్స్ లకు ముందు టీచర్ పోస్ట్ ఇచ్చి తరువాత ట్రైనింగ్ ఇప్పించారని, ఆర్. టీ. సి. లేడీ కండక్టర్ లుగా తీసుకున్నారని, బాపట్ల మండలం స్టువర్టుపురం గ్రామం నుండి ఓ గిరిజన మహిళ తొలిసారి ఓ యూనివర్సిటీకి




వీసీగా నియమించారని, రాష్ట్రంలో వీసీగా నియమితులైన తొలి ఎరుకల సామాజికవర్గ మహిళ సాతుపాటి ప్రసన్న శ్రీ అని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు తెదేపా గిరిజన సంఘం నాయకులు, స్టువర్టుపురం గ్రామ పెద్దలు ప్రజలు.

# ఐఐటి అండ్ నీట్ అకాడమి వార్షికోత్సవ వేడుకలు

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని విజేత ఐఐటీ, నీట్ అకాడమీ వార్షికోత్సవ వేడుకలు గురువారం పవిత్ర కన్వెన్షన్ హల్ నందు విద్యార్థుల కొలహలం నందు వేడుకగా జరిగాయి. కరస్పాండెంట్ పసుపులేటి అరుణధర్ మాట్లాడుతూ గత సంవత్సరం మా విద్యా సంస్థ నుంచి 8మంది స్టేట్ ర్యాంక్స్ సాధించారని తెలిపారు. మానవత సంస్థ చైర్మన్ సోమిశెట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ కనిగిరి లాంటి చిన్న పట్టణం నుండి కార్పొరేట్ సంస్థలు సైతం సాధించలేని ఫలితాలు విజేత సంస్థ సాధిస్తుండ డం గర్వకారణం అని తెలిపారు. స్టేట్ 3ర్డ్ ర్యాంక్ సాధించిన ముగ్గురు విద్యార్థులకు పది వేల రూపాయలను బహుమతిగా అందించారు. ప్రిన్సిపాల్ శ్రీరాములు మాట్లాడుతూ కనిగిరి నుండి విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్య కోసం బయటకు వెళ్లనవసరం లేదని మంచి ర్యాంక్‌లు మన విద్యా సంస్థ నుండి వస్తున్నాయని తెలిపారు. డైరెక్టర్ మాధవరావు మాట్లాడుతూ తమ విద్యాసంస్థ నుండి అత్యుత్తమమయినా ఇంజనీరింగ్ ర్యాంక్ లు తమ విద్యార్థులు సాధించారని తెలిపారు.ముఖ్య అతిధి గా హాజరయిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫుర్ మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను విజేత వారు అందిస్తున్నారని తెలిపారు. మదర్ సేవా సమితి గౌరవధ్యక్షులు సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ తాను కాలేజీ పెట్టినపుడ్నుంచి గమనిస్తున్నానని ప్రతి సంవ త్సరం వారు అత్యుత్తమ




ఫలితాలనుసాధిస్తున్నారని తెలిపారు.మదర్ సేవా సమితి తరుపున ఐఐటీ మెయిన్స్ మొదటి ఫేస్ లో 82%పెర్సెంటేలే సాధించిన ప్రహర్ష రెడ్డి కి 3000 రూపాయలు బహుమతి నందించారు.ఈ సందర్భంగా కోటంశెట్టి మోహనరావు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు.ఎన్ హెచ్ ఆర్ సి కో కన్వీనర్ డాక్టర్ గుత్తి శ్రీధర్ మాట్లాడుతూ భగవవంతుని ఆశీస్సులు తో కళాశాల విధార్థులు మంచి ఫలితాలు సాధించాలనిఆకాంక్షిచారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా గుత్తి శ్రీధర్ ను కళాశాల యజమాన్యం సన్మానించడం జరిగినది. కార్యక్రమంలో మదర్ సేవా సమితి అధ్యక్షులు ఎన్.రసూల్, కోమటిగుంట్ల వెంకటేశ్వర్లు ,మాంటిస్సోరి పిచ్చిరెడ్డి, మదర్ స్కూల్ కరెస్పాండంట్, అడ్వకేట్ షరీఫ్, వాగిచర్ల వెంకటేశ్వర్లు, నగరికింటి గోపి, చమిడిశెట్టి శ్రీనివాసులు, మస్తాన్ వలి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థిని పరామర్శించిన మంత్రి స్వామి





ఒంగోలు, మేజర్‌న్యూస్: గాయపడి ఒంగోలు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న గురుకుల పాఠశాల విద్యార్థిని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి గురువారం పరామర్శి ంచారు. టంగుటూరు మహాత్మజ్యోతిరావు పూలే గురు కుల పాఠశాలలో 5వ తరగతి విద్యార్థి మధు మోహన్ వేడిపాలు మీద పడి తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న మంత్రి అధికారులతో మాట్లాడి విద్యార్థిని ఒంగోలు కిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి పరామర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి ప్రాణాలకు ఎటువంటి ప్రమాదం లేదని, సీఎం.ఆర్.ఎఫ్ నిధులతో విద్యార్థికి మెరుగైన వైద్యం అందిస్తామని మంత్రి తెలిపారు. అధికారులు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ ఘటనలో సిబ్బంది నిర్లక్ష్యం ఉంటే చర్యలు తప్పవని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి హెచ్చరించారు.

# అన్న క్యాంటీన్‌కు రూ.10వేలు విరాళం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని గిద్దలూరు అన్న క్యాంటీన్‌కు పెసల ఒన్నూరు శెట్టి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులైన నంద్యాల జాబిల్లి చిన్నపిల్లల ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పెసల అశోక్ కుమార్, పవన్ ప్లేవుడ్స్ పెసల అరవింద్, ఇంగ్ వైశ్యాబ్యాంక్ మాజీ మేనేజర్ రంగనాయకులు గిద్దలూరు అన్న క్యాంటీన్‌కు పదివేల రూపాయలు విరాళాన్ని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పెసల ఒన్నూరు శెట్టి కుటుంబ సభ్యులను అభినందించారు.



# సచివాలయం సిబ్బంది విధులు నిర్వహించాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని అధికారులు, సచివాలయం సిబ్బంది బాధ్యతగా విధులు సక్రమంగా నిర్వహించాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం స్థానిక అమరావతి గ్రౌండ్‌లో మున్సిపాలిటీ సచివాలయ సిబ్బందితో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు .ఎవరి విధులు వారు సక్రమంగా నిర్వర్తించాలని తెలిపారు. సచివాలయాల్లో అడ్మిన్లు బాధ్యత తీసుకొని అర్జీదారుల సమస్యలు పరిష్కరించాలన్నారు. కళాశాలలు పాఠశాలల వద్ద మహిళా పోలీసులు విద్యార్థినిలకు అసౌకర్యం లేకుండా రక్షణ కల్పించేలా చొరవ చూపించాలని సూచించారు. మున్సిపాలిటీలో అన్ని



వార్డులలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలన్నారు. అక్రమ లేవట్లపై కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ ఆరు నెలల కాలంలో మున్సిపాలిటీకి ఫ్లెక్సీల ఏర్పాటు ద్వారా రెండు పాయింట్ 25 లక్షల ఆదాయం వచ్చిందని ఈ విధానాన్ని కొనసాగించాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ డానియెల్ జోసఫ్, తహసీల్దార్ రవి శంకర్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# డయాలసిస్ కేంద్రానికి రూ.75 వేలు విరాళం

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ వైద్యశాలలోని డయాలసిస్ కేంద్రం ఆధునీకరణకు కనిగిరి పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి రూ.50 వేలు విరాళాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి గురువారం అందజేశారు. అలాగే కనిగిరి 20వ వార్డు టీడీపి నాయకులు అంజి నాయుడు రూ.25 వేలు విరాళాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. ఫ్లోరైడ్ బాధితుల సహాయార్థం డయాలసిస్ కేంద్రం అభివృద్ధికి విరాళం అందజేసిన టీడీపి నాయకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ



టీడీపి యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, మున్నా, ఎమ్.అజయ్, జిలాని, రబ్బాని తదితరులు ఉన్నారు.

# విద్యాశాఖపై సమస్యల వెల్లువ

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రం అయిన తర్లుపాడు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి ఆధ్వర్యంలో ఎంపీడీఓ చక్రపాణి ప్రసాద్ పర్యవేక్షణలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఏపీయం, ఆర్‌డబ్ల్యూఎస్ఏఈ అటవీ శాఖ, నీటిపారుదల శాఖ, ఆర్ అండ్ బి శాఖ నుంచి ఎవరు హాజరు కాలేదు, విద్యాశాఖ పై సమీక్షా నిర్వహించగా కేతగుడిపి సర్పంచ్ దూదేకుల పెద్ద మస్తాన్ కేతగుడిపి గ్రామంలో గల మండల ప్రాథమిక పాఠశాలలో120 మంది విద్యార్థులు ఉండగా ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ రెడ్డి వచ్చినప్పటి నుండి విద్యార్థుల సంఖ్య 50 మందికి క్రమేపి తగ్గుతుందని తెలిపారు. కేతగుడిపి ఎంపీయుపి పాఠశాలలోవిద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ కరువు అవడం తో ఇష్టానూసారంగా వ్యవహారిస్తున్నారని కేతగుడిపి మండల పరిషత్



పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల కంటే ప్రయివేట్ రియలస్టేట్ పై ఎక్కువ సమయం కేటాయిస్తూ విద్యార్థుల భవిషత్ తుంగలో తొక్కుతున్నారని తెలిపారు. పాఠశాలలో జలజీవన్ ద్వారా నీటి కొళాయి ఏర్పాటు చేసినప్పటికి విద్యార్థు లకు నీటి సమస్య ను కావాలని సృష్టిస్తున్నారని, తిన్న అన్నం కంచాలను ఇంటికి తీసుకుపోయి శుభ్రం చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొన్నదని అన్నారు. అంతే కాదు మధ్యాహ్న భోజన పథకం మెనూ ఏర్పాటు చెయ్యలేదని, ఎవరైనా వెళ్లి పాఠశాలలో కి వెళ్లి అడిగితే నిర్లక్ష సమాధానం ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సర్పంచ్‌లు ఎంపీటిసిలు పాల్గొన్నారు.

# జిల్లాలో బర్డ్‌ఫ్లూ ఎక్కడా లేదు

జిల్లాలోని కోళ్ల ఫారం యజమానులు వ్యాక్సిన్ చేయించారు

ప్రజలు నిర్భయంగా కోడిగుడ్లు, కోడి మాంసాన్ని తినవచ్చు

జిల్లా పశువర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ బేబి రాణి



పొదిలి, మేజర్‌న్యూస్ : జిల్లాలో ఎక్కడ బర్డ్ ఫ్లూ లేదని, దీనిపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా పశువర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ కె బేబీ రాణి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాల సమావేశ హాల్లో జరిగిన పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి మండల పశువర్ధక శాఖ అధికారుల సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పశువర్ధక శాఖలో పనిచేసే అధికారులు నిర్లక్ష్యం వీడి పని చేయాలని ఆమె సూచించారు. లేకుంటే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. జిల్లాలోని ప్రతి ఒక్క కోళ్ల ఫారం యజమానులు కోళ్లకు ముందస్తుగా బర్డ్ ఫ్లూ పై జాగ్రత్తలు తీసుకొని వ్యాక్సిన్ వేయించడం జరిగిందన్నారు. దీంతోపాటు పక్క జిల్లాల నుండి కోళ్లదాన ,కోడిగుడ్లు , కోళ్లను దిగుమతి చేయకూడదని కోళ్ల ఫారం యజమానులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది అన్నారు. జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా ఆదేశాల మేరకు పట్టణంలో జిల్లా పశువర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ బేబీ రాణి ప్రాంతీయ పశు వైద్యశాల పరిధిలోని వైద్యులు, ప్రముఖులు, పశు వర్ధక శాఖ సిబ్బంది చికెన్ మేళ కార్యక్రమం నిర్వహించారు.

అనంతరం చికెన్ తినడం వలన ఎటువంటి రోగాలు రావు అని తెలియజేశారు. కార్యక్రమంలో పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి మండలాల పశువర్ధక శాఖ అధికారులు పాల్గొన్నారు.





## మండలంలో బర్డ్‌ఫ్లూ లేదు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలో బర్డ్ ఫ్లూ లేదని చీమకుర్తి మండల వాసులు నిర్భయంతరంగా కోడి మాంసం మరియు గుడ్లు తినొచ్చని స్థానిక పల్లామల్లి పశు వైద్యాధికారి డాక్టర్ టి. మనురూప్ తెలిపారు. గురువారం పల్లామల్లి పశు వైద్యాశాల పరిధి లోని బండ్లమూడి గ్రామంలోని పలు కోళ్ళ షెడ్ లను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ వున్న కోళ్ళకు బర్డ్ ఫ్లు లక్షణాలు లేవని ఆ కోళ్ళు చాలా ఆరోగ్యంగా వున్నాయని గుర్తించారు. ఈ సందర్భంగా కోళ్ళ షెడ్డుల యజమానులతో మాట్లాడి షెడ్లలో కోళ్ళు ఎటువంటి అనారోగ్యంతో ఐన వున్నాయా అని తెలుసుకుని బర్డ్ ఫ్లు లక్షణాలు రైతులకు వివరించారు. ఒకవేళ కోళ్ళు చని పోతే ఎటువంటి జాగ్రత్తలు తీసుకొని వాటి వ్యర్థాలు పారవేయాలి మరియు మిగతా కోళ్ళకు రాకుండా ఎలా ంటి జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు వివరించారు.

## పోలీస్‌స్టేషన్‌కు కూలింగ్ వాటర్ ఫ్రిజ్‌ను అందించిన హమీద్



పొదిలి, మేజర్ న్యూస్: వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సౌకర్యం కోసం గురువారం హమీద్ ఎలక్ట్రానిక్స్ షాప్ యజమాని షేక్ అబ్దుల్ హమీద్, ఆయన తనయుడు హర్షద్ లు ఎస్ ఐ వి వేమనకు కూలింగ్ వాటర్ ఫ్రిజ్ ను అందజేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సౌకర్యార్థం కూలింగ్ వాటర్ ఫ్రిజ్‌ను అందించిన అబ్దుల్ హమీద్ ను ఎస్ఐ వివేమన అభినందించారు.

## దేవాదాయశాఖ ఈవోని మర్యాదపూర్వకంగా కలసిన ఆర్యవైశ్య సంఘం నాయకులు



మర్రిపూడి, మేజర్‌న్యూస్: దేవాలయ శాఖ కార్య నిర్వహణ శాఖ అధికారిగా విచ్చేసిన నర్రా నారాయణరెడ్డిని పొదిలి మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నూతన బాధ్యతలు చేపట్టిన దేవాదాయశాఖ ఈవో నర్రా నారాయణరెడ్డికి పృథుల విధి లక్ష్మీనరసింహస్వామి ఆర్యవైశ్య సత్రం అధ్యక్షులు అలవల అశోక్, ట్రెజరీ సోమిశెట్టి చిరంజీవి, ఆర్యవైశ్య నాయకులు సింగంశెట్టి లక్ష్మీనారాయణ, స్వామి రాజా, కలువ శ్రీను ,పైడిమర్రి సతీష్ లు కలిసి పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.

## ప్రభావతమ్మకు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఘన నివాళి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు గ్రామం తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకుడు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి తల్లి మాజీ ఎంపీటీసీ నల్లపురెడ్డి ప్రభావతమ్మ కరేడు గ్రామంలో గురువా రం పెద్దకర్మ జరిగింది.ఈ కార్యక్రమానికి నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆయన సతీమణి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి హాజరై ప్రభావతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వెలుగొండ ప్రాజెక్టుకు బడ్జెట్లో 2 వేల కోట్లు కేటాయించాలి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద దోర్నాల తాసిల్దార్ కార్యాలయం దగ్గర ధర్నా చేసి అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ ప్రసాద్‌కి వినతి పత్రం అందజేశారు. రైతు సంఘం డివిజన్ కార్యదర్శి దుగ్గంపూడి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరం ప్రవేశపెడుతున్న బడ్జెట్లో శ్రీ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు 2000 కోట్ల నిధులు కేటాయించి, వచ్చే వరద సీజన్ నాటికి నీరు విడుదల చేయాలని కోరుతూ గురువారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ధర్నా చేయటం జరిగింది. వెలుగొండ ప్రాజెక్టుకు బడ్జెట్లో 2000 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి పొనుగంటి పిచ్చయ్య, సిపిఎం కార్యదర్శి గోదా దావీదు, శీలం ఏసేపు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 'విద్యారంగ సమస్యలు పరిష్కారంలో కూటమి ప్రభుత్వం విఫలం'





ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరంగా వస్తున్న విద్యారంగా సమస్యలు పరిష్కరించడంలో విఫలం అయిందని ప్రగతిశీల ప్రజా స్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్.రాజశేఖర్ విమర్శించారు. విద్యా రంగ సమస్యలు పరిష్కరించా లని పిడిఎస్‌యు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం ఒంగోలులోని కలెక్టర్ ఆఫీస్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యార్థులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ ధర్నాను ఉద్దేశించి రాజశేఖర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు విద్యార్థులకు, యువకులకు అనేక హామీలు ఇచ్చిందని వాటిని అమలు పరచడంలో విఫలమైందన్నారు. ఇంత వరకు హామీ అమలుకా లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి విద్యా రంగ సమస్యలు పరిష్కారము చేయకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. పిడి ఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సిహెచ్.శ్యాం, నాయకులు వెంకటేష్,. ఎలీషా, మానస, తదితరులు పాల్గొన్నారు.

## బూచేపల్లి, ఆదిమూలపులకు సన్మానం



పొదిలి, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లాఇన్చార్జి, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ లను గురువారం వైకాపా రాష్ట్ర కార్యదర్శిగా నియ మితులైన కె.వి రమణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి, బొకేలు అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై ఎంతో నమ్మకంతో వైకాపా రాష్ట్ర కార్య దర్శి పదవి అప్పగించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అన్నా వెంకట రాంబాబు, కేపీ నాగార్జునరెడ్డిలను కలిసిన వారిలో కంభం మాజీ ఏఎంసీ చైర్మన్ వై వెంకటేశ్వర్లు, వైకాపా జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, సర్పంచ్ అంబవరపు నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

## బధిరుల పాఠశాలలో అన్నదానం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: స్థానిక ఎస్.కె.ఆర్. బధిరుల పాఠశాలలో గురువారం మధ్యాహ్నం అన్న దానం కార్యక్రమం నిర్వహించారు. చీమకుర్తి సాయి బాబా మందిరం, ఆధ్వర్యంలో దాతలు సాయిపాద సేవకులు తెల్లప్రోలు సత్యనారాయణ, ధర్మపత్ని ధనలక్ష్మి వారి కుమారులు వెంకటేశ్వర్లు ద. ప.విజయ శాంతి, పూర్ణచంద్రరావు, ద.ఫ.లక్ష్మి, వారి కుమారులు, కుమార్తెలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా ట్రస్ట్ సభ్యులు మావిళ్లపల్లి వెంకటేశ్వర్లు, చదల పాక ప్రసాదరావు, సాయిబాబా మందిరం అర్చకులు వి.వెంకటాచార్యులు, పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.అంజి రెడ్డి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 23న జిల్లాస్థాయి సీనియర్ పురుషుల హాకీ జట్టు ఎంపిక

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 23న డిఆర్ఆర్ఎం మున్సిపల్ హైస్కూల్ ఒంగోలు నందు సీనియర్ పురుషుల హాకీ జట్టు ఎంపిక జరగనున్నట్లు జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఏవి రమణారెడ్డి, ఏ.సుందరరామిరెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆధార్ కార్డు జనన ధ్రువీకరణ పత్రం తీసుకొని ఉదయం 9 గంటలకు రావాల్సిందిగా కోరారు. ఈ ఎంపికలకు వచ్చేవారు 1-1-1991 తరువాత జన్మించిన వారై ఉండాలన్నారు. పూర్తి వివరాలకు టి.రవికుమార్ 9666067764ను సంప్రదించాలని వారు కోరారు.

## జనసేన నేత బాబుకు ఎమ్మెల్యే బిఎన్ జన్మదిన శుభాకాంక్షలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పేర్నమిట్టలో సంతనూతలపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కందుకూరి వెంకటేశ్వరరావు అలియాస్ బాబు జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని జనసేన నేత బాబుకు శుభాకాంక్షలు తెలిపి కేకు తినిపించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు 38వ డివిజన్ కార్పొరేటర్ మలగా రమేష్, మాజీ కౌన్సిలర్ పగిడి రాములు, మాజీ ఎంపీపీ వివరం గోవిందు, నగర కార్యదర్శి కందుకూరి వాసు, 41వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీనివాసు, జనసేన పార్టీ నాయకులు కందుకూరి ఆంజనేయులు, తిరుమల శెట్టి రాము, చల్లా కృష్ణ, ఆకుల శివ, కందుకూరి నరేంద్ర, శ్రీనివాసరావు తదితరులు పాల్గొని బాబుని అభినందించిన వారిలో ఉన్నారు.

## శేషాద్రి మాతృమూర్తికి ఎరిక్షన్ ఘన నివాళి



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్న గుడిపాడు గ్రామంలో నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు దొడ్డా శేషాద్రి మాతృమూర్తి భౌతికకాయానికి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జునరెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, చంటి, ఎస్కే మాబు, దేసు నాగేంద్రబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కె.విని సత్కరించిన కామునూరి



పొదిలి, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియ మితులైన కె.వి రమ ణారెడ్డిని గురువారం మాదాలవారి పాలెం యువ నాయకులు కామునూరి వెంకట్రావు మర్యాదపూర్వక కలిసి పూలమాలవేసి బొకే అందించి శుభాకాంక్షలు తెలియ జేశారు. వైకాపా రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన కెవి రమణారెడ్డిని సన్మానించిన వారిలో, కంభం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వై వెంకటేశ్వర్లు, కామునూరు తిరుపతరావులు ఉన్నారు.




## బాలల హక్కులను పరిరక్షించే బాధ్యత ఉపాధ్యాయులదే

### పిల్లలకు చట్టాలపై అవగాహన కల్పించాలి

### బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బి.పద్మావతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: నేటి బాలలే రేపటి పౌరులు, వారిని ప్రపంచానికి ముఖ్యమైన మానవ వనరులుగా తీర్చిదిద్ది మానవాళికి అందించే క్రమంలో బాలల హక్కులను పరిరక్షించే ప్రధాన భూమిక ఉపాధ్యాయులదేనని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బి.పద్మావతి పేర్కొన్నారు. గురువారం నాడు ప్రకాశం జిల్లా నందు జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్‌కుమార్ అధ్యక్షతన ఎన్టీఆర్ కళపరిషత్, ఒంగోలు నందు జరిగిన జిల్లాస్థాయి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో బాలల హక్కులు పరిరక్షణ అమలు జరుగుతున్న తీరుపై రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు శ్రీమతి పద్మావతి సమీక్ష సమావేశం నిర్వహించారు. పిల్లలపై మొబైల్ ప్రభావాన్ని తగ్గించేందుకు కృషి చేయాలని తెలిపారు. పిల్లలను ఒత్తిడి గురి చేయకుండా చదువుతోపాటు క్రీడలు నాయకత్వ లక్షణాలు సృజనాత్మకత పెంపొందించే విధంగా తయారు చేయాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల వివరాలను నోటీస్ బోర్డ్‌లో ఉంచాలని ప్రతి పాఠశాలలో ఫిర్యాదులు బాక్కులు ఉండాలని, పిల్లలకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరత కూడా ఉందని సూచించారు. పిల్లల సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్ 1098, 100, 112 నంబర్లు ప్రతి క్లాస్ రూమ్‌లో ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ మండలి సభ్యురాలు నీలిమ వంశీ లత, ఐసిడిఎస్ పిడి హేమ సుజన్, బాలల సంరక్షణ విభాగ అధికారి దినేష్ కుమార్, మండల విద్యాధికారులు, రెసిడెన్షియల్, కస్తూరిబా గాంధీ, బిసి గురుకుల ప్రధానోపాధ్యాయులు, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులు చేసినా పట్టించుకోని మైనింగ్ అధికారులు: శ్రీపతి సతీష్



టంగుటూరు, మేజర్‌న్యూస్ : అత్యంత విలువైన ఇనప ఖనిజం ఉన్న కొనిజేడు కొండలలో అక్రమ మైనింగ్ జరుగుతుందని అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన కలెక్టర్ నిర్వహించే స్పందనలో స్పందన కరువైందని కొండేపి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీపతి సతీష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. అక్రమ మైనింగ్ ఆధారాలతో సహా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన రాత్రుళ్ళు పగళ్ళు నిర్విరామంగా పదుల సంఖ్యలో టిప్పర్లు తిరుగుతూ లక్షల విలువ చేసే మట్టి తరలిస్తున్నారని తద్వారా భారీ అగాదాలు ఏర్పడి వర్షపు నీరు చేరి పశువులు పిల్లలు చనిపోయే ప్రమాదం ఉందని చెప్పినా కూడా అధికారులు తూతూ మంత్రంగా ఒకటి రెండు టిప్పర్లను సీజ్ చేసి చేతులు దులుపుకున్నార న్నారు. నేను స్వయంగా అక్రమ మైనింగ్ గ్రావెల్ తవ్వకాలు జరిగే ప్రదేశాన్ని సందర్శించానని మైనింగ్ అధికారులే కాపలా ఉన్నారని, తాను చెప్పే వరకు మైనింగ్ అక్రమ మైనింగ్ గురించి అధికారులకు తెలియకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. సింగరాయకొండ పరిసర ప్రాంతాలలో, శానంపూడిలో వల్లూరు చెరువు వెనక అనేక ఎకరాల్లో ప్రొక్లైనర్లతో వేల క్యూబిక్ మీటర్ల తవ్వుతున్నారని కంచే చేను మేస్తే ఎవరికి చెప్పాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. నాయకుల అండదండలతోనే అధికారుల కరసైగల్లోనే అక్రమార్కులు మైనింగ్ మాఫియాతో పెట్రేగి పోతున్నారని అనేక పత్రికలలో కథనాలు వచ్చిన ఆధారాలు ఇచ్చిన అధికారులు నిమ్మకు నీరెత్తి ఉండటానికి కారణమేమిటో తమకు అర్థం కావడం లేదని అన్నారు. ఇదే విధంగా కొనసాగితే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ దగ్గర ధర్నాకు దిగుతామని సతీష్ హెచ్చరించారు.

# విలువతో కూడిన విద్యను అభ్యసించాలి

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 47వ వార్షికోత్సవ వేడుకల్లో మంత్రి స్వామి



కొండేపి, మేజర్‌న్యూస్: విద్యార్థులు విలువతోకూడిన విద్యనభ్యశించి జీవితంలో ఉన్నత శిఖరాలు అదిరోహించాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి సూచించారు. గురువారం కొండపి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 47వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి స్వామి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులను, అధ్యాపకులును గౌరవించాలని వారు అందించే విలువైన విజ్ఞానాన్ని అందుకోవాలని చెప్పారు. చదువే మనిషికి సమాజంలో విలువలు అందిస్తుందన్నారు. ప్రతి విద్యార్థి కళాశాల దశలోనే తాను సాదించాలనుకున్నది ముందుగా నిర్ణయించుకొని చదువులో ముందుకు వెళ్లాలని తెలిపారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌బాబు కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని పునఃప్రారంబించారని తెలిపారు. అదేవిధంగా తర్వలో విద్యార్థులకు యూనిఫాం, నోటు పుస్తకాలు, టెస్టు పుస్తకాలు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. కొండపి నియోజకవర్గంలోని శింగరాయకొండలో వచ్చే విద్యాసంవత్సరం నాటికి రెసిడెన్సియల్ డిగ్రీ కళాశాలను తీసుకురావడం జరుగుతుందన్నారు. అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు, ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రీఫైనల్ పరీక్షలలో ఉత్తీర్ణత సాదించిన వారికి బహుమతులు అందజేశారు. గత విద్యా సంవత్సరంలో 1000కి 975 మార్కులు సాదించిన తన్నీరు దివ్యకు రూ.7000 నగదు బహుమతి విద్యార్థిని తల్లి దండ్రులకు మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ప్రతి ఏటా మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు మాధవి మెడికల్స్ అరికట్ల వెంకటరావు భార్య మాధవి జ్ఞాపకార్థంగా ఆరేళ్లుగా అందజేస్తున్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ జి.రామయ్యచౌదరి, బత్తుల నారాయణస్వామి, తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, బొద్దులూరి లక్ష్మీనరసింహం, అరికట్ల వెంకటరావు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# తక్కువ నీటితో అధిక విస్తీర్ణంలో సాగు

### బిందు సేద్యం యూనిట్లకు 90 శాతం సబ్సిడీ - తుంపర సేద్యం పరికరాలకు 55 శాతం సబ్సిడీ

### జిల్లాలో 3900 హెక్టార్లలో 4518 మంది రైతులు బిందు సేద్యంపై దృష్టి

### ఈ ఏడాది 3900 యూనిట్లు ఏర్పాటు లక్ష్యం - డ్రిప్ ఇరిగేషన్ ద్వారా సాగు చేస్తున్న కూరగాయల పంట

### సూక్ష్మ సాగునీటి పథకం జిల్లా పీడి వెంకటరమణ వెల్లడి





బాపట్ల, మేజర్‌న్యూస్: తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి సాధించాలని లక్ష్యంగా తద్వారా రైతులకు అత్యధిక ఆదాయం సమకూర్చేలా బిందు, తుంపర సేద్యం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. చిన్న, సన్న కారు రైతాంగాన్ని ఉద్యాన పంటల వైపు మళ్ళించి అందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తుందని, ఆ లక్ష్యాలని చేరుకోవడంతో సఫలం అవుతున్నామని సూక్ష్మ సాగునీటి పథకం జిల్లా పిడి వెంకటరమణ తెలిపారు.

జిల్లాలోని బాపట్ల, అద్దంకి, సంతమాగు లూరు, బల్లికురవ, కొల్లూరు, చెరుకుపల్లి, కొరిశపాడు, భట్టిప్రోలు, కర్లపాలెం ప్రాంతాల లోని రైతులు వీటిపై సరైన అవగాహన లేకుండా ప్రభుత్వ పథకాలను సక్రమంగా వినియోగించు కోవడంలేదని వారందరూ ఈ అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు. తుంపెర సేద్యం పరికరాలను 5 ఎకరాల కన్నా తక్కువ భూమి కలిగిన రైతులకు 55 శాతం రాయితీతో, 5 ఎకరాల నుండి 12 ఎకరాల లోపు భూమి కలిగిన రైతులకు 45 శాతం రాయితీతో అందజేయడం జరుగుతుందని తెలిపారు. స్పింకలర్లు వేరుశనగ, మిర్చి, పూల సాగు, కాయగూరల సాగుకు, నారుమళ్ళకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. జిల్లాలో ప్రధానంగా సుధాకర్, కెఫెన్, ఫినోలెక్స్, కొఠారి, రెవిల్స్, నింబాస్, ఇతఫిన్ ఇలాంటి కంపెనీలతో ఒప్పందం జరిగిందని అన్నారు. కంపెనీలు రాయితీతో కూడిన పరికరాలను రైతులకు సరఫరా చేయటంతో పాటు వాటిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడం, మూడేళ్ల పాటు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించటం చేస్తాయని వెంకటరమణ తెలిపారు. జిల్లాలో ప్రధానంగా వేరుశెనగ, మిర్చి, కూరగాయలు, పసుపు, మొక్కజొన్న, పూల సాగు, ఆయిల్ ఫామ్, అరటి తోటల ఏర్పాటుకు బిందు, తుంపర సేద్యం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ విధానంలో ప్రధానంగా విద్యుత్తు నీరు ఎరువులు ఆదా కావడంతోపాటు నాణ్యమైన దిగుబడి పెరుగుతుందని రైతులకు అదనపు ఆదాయం వస్తుందని తెలిపారు. బిందు తుంపర సేద్యం ద్వారా వ్యవసాయం చేద్దామనుకుంటున్న రైతాంగం వారికి అందుబాటులోని రైతు భరోసా కేంద్రాలను సంప్రదించి అవసరమైన ధ్రువీకరణ పత్రాలను అందజేసి ముందుగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతులు చేసుకున్న దరఖాస్తులను తమ సిబ్బంది పరిశీలించి కంపెనీలతో మాట్లాడి ఉన్న కంపెనీలలో రైతులకు ఇష్టమైన కంపెనీని ఎంపిక చేసి వారికి స్కీం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది 4000 హెక్టార్లలో బిందు, తుంపర సేద్యం సాగు చేయాలని లక్ష్యంగా పని చేశామని, ప్రస్తుతం 3900 హెక్టార్లలో 4600 మంది రైతులు ప్రభుత్వ పథకాలను సక్రమంగా వినియోగించుకుంటూ సాగు చేస్తున్నారని తెలిపారు. బిందు సేద్యం పథకం అమలుకు డ్రిప్పు పరికరాలు ఐదు ఎకరాల లోపు ఉన్న సన్న, చిన్న కారు రైతులకు 90 శాతం సబ్సిడీపై అందజేయబడతాయని తెలిపారు. 5 నుండి 10 ఎకరాల లోపు భూమి కలిగిన రైతులకు 70 శాతం రాయితీ తోను పరికరాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## నారాయణ సివో, ఒలంపియాడ్‌లో ఉచిత కంటి, దంత వైద్య పరీక్షలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: లాయరుపేటలోని నారాయణ సివో, ఒలంపియాడ్ స్కూల్‌లో హ్యూమన్ రిసోర్స్ పర్సన్ కె.మస్తానయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయ మరియు ఉపాధ్యాయేతర సిబ్బందికి ఉచిత కంటి, పంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ సయ్యద్ నాగూర్‌వలి మాట్లాడుతూ నారాయణ స్కూల్ యాజమాన్యం సిబ్బంది, ఆరోగ్య భద్రత, భరోసా ప్రాతిపదిక సూత్రంపైన మెడికల్ ఇన్సూరెన్స్ వంటి వాటిని అందిస్తూ ఉద్యోగుల భద్రతపై అత్యంత శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఏజిఎం నర్రావుల పెద్దిరెడ్డి పాల్గొని విజయవంతం చేశారు.

**విద్యార్థులకు కంటి, దంత పరీక్షలు**

నేడు లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు కలాం ప్రకాశం క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక మంగమూరు డొంకలోని నారాయణ సిఒ, ఒలింపియాడ్ స్కూల్‌లో విద్యార్థులకు స్మార్ట్ విజన్ కంటి ఆసుపత్రి, డాక్టర్ అశోక్ ఇంటర్నేషనల్ డెంటల్ హాస్పిటల్ సహకారంతో కంటి, దంత పరీక్షలు నిర్వహించడం జరిగిందని క్లబ్ ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్, ప్రిన్సిపల్ లయన్ సయ్యద్ నాగుర్‌వలి తెలిపారు. ఏజిఎం నర్రావుల పెద్దారెడ్డి ప్రారంభించగా స్మార్ట్ విజన్ కంటి ఆసుపత్రి, డాక్టర్ అశోక్ ఇంటర్నేషనల్ డెంటల్ హాస్పిటల్ సహకారంతో దాదాపు 510 మంది విద్యార్థిని విద్యార్థులకు కంటి దంత సంబంధిత ప్రాథమిక పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఫౌండర్ లయన్ డాక్టర్ షాకీర్ సీనియర్ లయన్స్ సభ్యులు లయన్ మహంకాళి వెంకట శేషయ్య క్లబ్ సెక్రటరీ లయన్ డాక్టర్ మీరావాలి ట్రెజరర్ లయన్ దాసరి కరుణాకర్ సభ్యులు లయన్ మల్లికార్జున్ రెడ్డిలు పాల్గొన్నారు.

## ప్రకృతి సేద్య ఉద్యోగుల సంఘం కార్యవర్గ సభ్యులుగా రాహేల్ రావు, సుధాదేవి




బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రకృతి వ్యవసాయ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రథమ మహాసభ గుంటూరు కొత్తపేటలో సీపీఐ జిల్లా కార్యాలయంలో జరిగింది. ముందుగా ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వేలుగూరి రాధాకృష్ణమూర్తి ఏఐటీయూసీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కొత్త కమిటీ ఎన్నికలు నిర్వహించగా బాపట్ల జిల్లా నుండి ఉపాధ్యక్షులుగా ముక్కాల రాహేల్ రావు చెరుకుపల్లి మండలం (బాపట్ల జిల్లా) నత్తల సుధాదేవి పిట్టలవానిపాలెం మండలం (బాపట్ల జిల్లా) నుండి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎస్. వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానజ్యోతి ఎఫ్.ఎల్.ఎన్ 120 రోజుల శిక్షణ తరగతులు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న జ్ఞానజ్యోతి ఎఫ్.ఎల్.ఎన్ 120 రోజుల శిక్షణా తరగతులను ప్రథమ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వెంకట్రావు సందర్శించి టీచర్స్ చేస్తు న్న కృత్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ మోహంత్ నాయక్, డిఆ ర్పిలు, అంగన్వాడి సూపర్వైజర్ అంజమ్మ, కోటపాటి శ్రీని వాసులు, ఏడుకొండలు, ఉమ్మడి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## నేడు ఉపాధి హామీ సామాజిక తనిఖీ



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను జరిగిన ఉపాధి హామీ పనులపై నిర్వహించిన సామాజిక తనిఖీకి సంబంధించి శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించనున్నట్లు స్థానిక ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి తెలియజేశారు. ఈనెల 10వ తేదీ నుండి 20 తేది వరకు ఆయా గ్రామ పంచాయతీలలో సామాజిక తనిఖీ బృందం నిర్వహించిన నివేదికలను ప్రజావేదికలో వెల్లడి చేయడం జరుగుతుంది. కావున అందరూ సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలతో సహా సామాజిక తనిఖీ వేదికలో పాల్గొనేలా చర్యలు తీసుకోవా లని తెలియజే శారు. అలాగే ఉపాధి హామీ సిబ్బంది వారికి సంబంధి ంచిన రికార్డులతో తప్పక హాజరై సామా జిక తనిఖీ ప్రజా వేదికలో వివరణలు ఇవ్వాల్సి ఉంటుందని తెలియజేశారు.

## పాల రైతులకు చెక్కులు పంపిణీ



నగరం, మేజర్‌న్యూస్: పాల రైతులకు ఎలాంటి కష్టం వచ్చినా అన్ని వేళలా ఆదుకునేందుకు అండగా వుంటామని సంగం డెయిరీ డైరెక్టర్ ఎన్‌వికె ప్రసాద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ధూళిపూడి పాలకేంద్రం పాలు పోస్తున్న పాల ఉత్పత్తిదారుడు మోర్ల సాంబయ్య గేదె చనిపోయినందున డివిసి పశు సంక్షేమ పథకం క్రింద ఆయనకు రూ.50 వేలు చెక్కును అందజేశారు. అలాగే డివిసి అభయ ప్రొడ్యూసర్ ఇన్సూరెన్స్ క్రింద మెట్టగౌడపాలెం, కోసూరువారిపాలెం గ్రామాల్లో సంగం డెయిరీకి పాలు పోస్తున్న ఉత్పత్తిదారులు ఒక్కొక్కరికి రూ.50 వేలు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో సంగం డెయిరి రేపల్లె ఏరియా మేనేజరు వై గోపికృష్ణ, కోఆర్డినేటర్ అద్దంకి నవీన్‌గౌడ్, పశు వైద్యులు కె. ప్రసాద్, రూట్ సూపర్‌వైజర్లు ఎన్. మోహన్‌కృష్ణ, బి. గోపి, కార్యదర్శి కె. కోటిలింగం తదితరులు పాల్గొన్నారు.

# వెలుగొండ ప్రాజెక్టుకు 2 వేల కోట్ల కేటాయించాలి




పెద్దారవీడు, మేజర్‌న్యూస్: 2025-26వ సంవత్సరముల కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్లో వెలిగొండ ప్రాజెక్టు కొరకు 2000 కోట్లు కేటాయించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం పెద్దారవీడు మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం డిప్యూటీ తాసిల్దార్ షేక్ ఖలీల్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నాకు హాజరైన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దగ్గుపాటి సోమయ్య మాట్లాడారు. వారు మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశం తీవ్రంగా వెనుకబాటుకు గురైన విషయం రాష్ట్ర ప్రభుత్వానికి తెలిసిన వెలుగొండ ప్రాజెక్టు విషయంలో తగిన శ్రద్ధ వహించడం లేదన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా మా హయాంలోనే ప్రాజెక్టును పూర్తి చేస్తామంటూ వాగ్దానాలు చేస్తున్నారు తప్ప, ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప ప్రాజెక్టు పూర్తి కావడం లేదు అన్నారు. ప్రజల పరిస్థితులు బాగుపడటం లేదని రైతుల అప్పుల పాలు కావడం ఆగటం లేదని, రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని కరువు చాయలు నిరంతరం పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు మొదటి టన్నెల్ పూర్తయిందని నిర్వాసితులకు పునరావాస ప్యాకేజీ పరిహారం చెల్లించినట్లయితే వెంటనే ప్రాజెక్టులోకి నీరు చేరే అవకాశం ఉందని అన్నారు. కావున వెంటనే ఈ బడ్జెట్లో 2000 కోట్ల రూపాయల కేటాయించి నిర్వాసితుల కారణాలు ప్యాకేజీ చెల్లించి స్వల్పమైన నిర్మాణ పెండింగ్ పనులను పూర్తి చేసి ఈ సంవత్సరం వరద సీజన్ నాటికి పూర్తి అయిన మొదటి సొరంగం ద్వారా ప్రాజెక్టులోకి నీరు విడుదల చేయాలని ఈ సందర్భంగా సోమయ్య డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో పెద్దారవీడు రైతు సంఘం మండల కార్యదర్శి వెన్న కాశిరెడ్డి, నిర్వాసితుల సంఘం నాయకులు గోరంట్ల అశోక్ రెడ్డి, రామవత్ ఠాగూర్ నాయక్, గుడ్డెపు సుమంత్, దుగ్గిరామయ్య, రైతులు అల్లు వీరారెడ్డి, గొట్టం సుబ్బారెడ్డి, మూడమంచు సుబ్బయ్య, కోలగట్ల శంకర్ రెడ్డి పొందుగుల వెంకటేశ్వర్ రెడ్డి కోలగట్ల సుబ్బారెడ్డి తదితరులు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రహదారి ఆక్రమణ, భూసర్వేను ఆర్డీఓ పరిశీలన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రేగులచెలక గ్రామంలోని సర్వేనెంబర్ 41/2 పొలాలకు వెళ్లే రహదారిని గ్రామానికి చెందిన కొందరు ఆక్రమించుకుని రహదారి లేకుండా ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్థుల ఫిర్యాదు మేరకు గురువారం కనిగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి జి.కేశవర్ధనరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో రహదారికి సంభందించి రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ ప్రభుత్వ భూములు స్థలాలను ఎవరైనా అక్రమించుకున్నా అన్యాక్రాంతం చేసిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈసందర్భంగా సర్వేనెంబర్ 41/2కు సంభందించి రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి రహదారి సమస్యను పరిష్కరిస్తామని ఫిర్యాదుదారులకు తెలిపారు. అనంతరం మండలంలోని కొండబోయినపల్లె రెవెన్యూ గ్రామంలో జరుగుతున్న భూసర్వేను ఆర్డీఓ, తహశీల్దార్ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేసి భూసర్వేను ఎటువంటి అవకతవకలు వివాదాలకు తావులేకుండా త్వరితగతిన పూర్తిచేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవర్ధనరెడ్డి, తహశీల్దార్ డి.మంజునాథరెడ్డి, మండల సర్వేయర్ బ్రహ్మానందరెడ్డి, వీఆర్వో షరీఫ్, సచివాలయ సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# షెడ్ నిర్మాణ పనులు పరిశీలించిన డాక్టర్ సిద్ధార్థ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల శ్రీ పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాలలో గత ప్రభుత్వంలో 20 పడకల స్పెషల్ న్యూ బోర్న్ కేర్ యూనిట్ అట్టహాసంగా ప్రారంభించారు. కుటుంబ నియంత్రణ కేంద్రం భవనంలో రీ మోడల్ చేసి అన్ని హంగులతో నడుపుతున్నారు. వర్షం కారణంగా భవనంలో నీరు కురుస్తుండటంతో ఏరియా వైద్యశాల సూపరింటెంట్ డాక్టర్ కొప్పుల సిద్ధార్థ్ పై అధికారుల దృష్టికి అప్పటి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి రెండు సంవత్సరాల క్రిందట స్లాబ్ నుండి నీరు రాకుండా మరమ్మత్తులు చేశారు. కానీ నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఇష్టానుసారంగా పనులు నిర్వహించారని రెండు నెలల కిందట కురిసిన వానకు మళ్లీ స్లాబ్ లో నుండి నీరు కారిందని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రత్యామ్నాయంగా షెడ్డు ఏర్పాటు చేశారు. ఆ షెడ్డు నిర్మాణాన్ని దగ్గరుండి పరిశీలించారు సిద్ధార్థ. ఈ సందర్భంగా డాక్టర్ సిద్ధార్థ మాట్లా డుతూ లక్షల వ్యాయంతో నిర్మించిన న్యూ బోర్న్ కేర్ యూ నిట్ లో ఉన్న పరికరాలు అన్నీ కూడా ఎలక్ట్రానిక్ పరికరా లని వర్షం కారణంగా తడిసి షార్ట్ సర్క్యూట్ అయ్యి పరిక రాలు చెడిపోవడం జరుగుతుందని ఉన్నతాధికారులకు తెలి పి వారి అనుమతితో షెడ్డు నిర్మాణం చేపిస్తున్నామని అన్నారు.

# 22న ఎపిటీఎఫ్ ధర్నా జయప్రదం చేయాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 22వ తేది శనివారం ఒంగోలులో జిల్లావిద్యాశాఖ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్(ఎపిటీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ఎపిటీఎఫ్ జిల్లాకార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిఎస్ పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎపిటీఎఫ్ నాయకులు ధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎపిటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంభందించి పెండింగులో ఉన్న సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు విన్నవించినా కాలయాపన చేస్తూ సమస్యలు పరిష్కరించలేదని ఉపాధ్యాయుల సమస్యలను డిమాండ్లను పరిష్కరించాలని 22వతేది శనివారం ఉదయం ఒంగోలులో ఎపిటీఎఫ్ చేస్తున్న ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిటీఎఫ్ నాయకులు తోట శ్రీనివాసులు, జె.యస్.ఆనంద్ బాబు, షేక్ నాయబ్ రసూల్, పి.మాలకొండయ్య, చంద్రశేఖర్, జి.రామకృష్ణ, అహ్మద్, శ్రీహరి, సుబ్బారెడ్డి, కె.చెన్నయ్య, సుబ్బారాయుడు, ప్రసాద్, నారాయణ, సురేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

**- ప్రైవేట్ వైద్యశాలలో స్కానింగ్ పరీక్ష కేంద్రాలు తనిఖీ**

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పిసిపిఎన్‌డిటిలో భాగంగా గురువారం మార్కాపురం పట్టణంలోని ప్రైవేట్ హాస్పిటల్ నందు, ముఖ్యంగా స్కానింగ్, సెంటర్లు విసిట్ చేయడం జరిగింది. సిమ్స్ హాస్పిటల్, జననీ శ్వాస హాస్పిటల్, సీతారామశాస్త్రి హాస్పిటల్, శ్రీనివాస 4డి స్కానింగ్ సెంటర్, విజిట్ చేయడం జరిగింది. ఒంగోలు డిఎం అండ్ హెచ్ఓ ఆఫీస్ నుంచి డిప్యూటీ డెమో శ్రీనివాసులు, మార్కాపురం డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కే.పద్మావతి ఈ హాస్పిటల్ తనిఖీలు చేయడం జరిగింది.

## రోటరీ ఆధ్వర్యంలో 442వ రక్తదానం



అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో 442వ రక్తదానం గురువారం అద్దంకి పట్టణంలో జరిగింది. రక్తహీనత సమస్యతో బాధపడుతున్న చక్రాయ పాలెం నివాసి ముట్లూరి తిరుపాలు (75) కు వైద్యులు అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం ఎక్కించ వలసినదని చెప్పగా రోటరీ బ్లడ్ బ్యాంకు డైరెక్టర్, కార్యదర్శి చుండూరి మురళీసుధాకరరావు స్థానిక మెడికల్ అసోసియేషన్ సెక్రటరీ నాగసూరి హనుమంతరావు (53)ని ప్రోత్సహించి రక్త దానం చేయించారు. ఇది చుండూరి మురళీ సుధాకరరావు ప్రోత్సహించి,రోటరీ ద్వారా చేయించిన 442 వ రక్తదానం. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, ఉపాధ్యక్షులు బాచిన శివధర పూర్ణచంద్ర రావు, ఏ జీ పి యర్రమోతు రమేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చుండూరి మురళీ సుధాకరరావుని, రక్త దాత హనుమంతరావుని రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య అభినందించారు.

## చావలిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: మండలంలోని చావలి గ్రామంలో, ఈనెల 27వ తేదీన జరగబోవు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి ఉమ్మడి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుకుంటూ గురువారం ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచార కార్యక్రమం లో చావాలి గ్రామ సర్పంచ్ వి. శ్రీనివాసరావు,సీనియర్ నాయకులు జి సుబ్బారావు, గ్రామ అధ్యకులు పి.దాశరథి, 119 బూత్ ఇన్చార్జి లంకోజీ మల్లేశ్వరరావు, వి.రవి, యస్ .వీరాస్వా మి,బి.సుధీర్ కుమార్, డి.రాజు గోపీ, యస్ .పునీత్,యస్.జయ పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల సందర్శించిన ఎంపీడీఓ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం సత్యవతిపేటలోని మండల ప్రాథమిక పాఠశాలను ఎంపీడిఓ అద్దురి శ్రీనివాసరావు సందర్శించారు.విద్యార్థుల హాజరు శాతంను పరిశీలించారు. రికార్డులను,చదువులో విద్యార్థుల ప్రతిభను పరీక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో వెలుగొండ ప్రాజెక్టుకు రూ.2వేలు కోట్లు కేటాయించాలి




తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల తాసిల్దార్ కార్యాలయంలో మండల సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీరెడ్డికి వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మ. బాలనాగయ మాట్లాడుతూ 2025 వరద సీజన్ నాటికి వెలిగొండ ప్రాజెక్టు నీరు విడుదల చేయాలని, నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వెంటనే చెల్లించాలని, యువతి యువకులకు కటీఫ్ తేదీని పెంచాలని, ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తయి రాష్ట్రంలో నీరు విడుదలకు అవకాశం ఉన్న ఏకైక ప్రాజెక్టు శ్రీ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు అని,కానీ సరిపడ నిధులు కేటాయించడం లేదు అని, రెండవ టన్నెల్ నిర్మాణం, నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ చెల్లింపు, టన్నేల్ నుండి నీటిని తరలించే ఫీడర్ కాలువ మరమ్మత్తులు మొదలగు పనులకు నిధులు సరిపడా కేటాయించకపోవడంతో నిర్మాణం పనులు నత్త నడకన సాగుతున్నాయి అని, బడ్జెట్లో 2000 కోట్లు కేటాయించి ఈ సంవత్సరం వరద సీజన్ నాటికి నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జె.నాగరాజు, మండల రైతు సంఘం కార్యదర్శి యార్వ పాపిరెడ్డి, తాడివారిపల్లి సర్పంచ్ జాన్ రత్నం, పిన్నిక ఆవుల రాజు, రైతులు పాల్గొన్నారు.

## బాబా ఆలయంలో అన్నదానం



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని గార్లపేట రహదారిలో గల సాయిబాబా దేవస్థానంలో గురువారం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బాబాకు పంచామృత అభిషేకాలు, విశేష పూజలు, కాగడ హారతి వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బాబాను పూలమాలలు, పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయంలో మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు .పూజా కార్యక్రమాలు, అన్నదానం వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం అధ్యక్ష కార్యదర్శులు దేవకీ సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మారావు, మండ్ల వెంకటేశ్వర్లు ,చెంచులు, విసి రామశాస్త్రి తదితరులు పర్యవేక్షించారు.

## మూడవరోజుకు జ్ఞానజ్యోతి శిక్షణ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: అంగన్వాడీ కేంద్రాలలోని పిల్లలను ప్రాథమిక పాఠశాలకు సంసిద్ధులను చేసేందుకు కార్యకర్తలకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందని స్టేట్ అబ్జర్వర్ రాజశేఖర్ అన్నారు.కర్లపాలెం ఎంవీరాజు పాలెంలో అంగన్వాడీ కార్యకర్తలకు జరుగుతున్న జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమము 3 వ రోజుకు చేరుకొంది. దీనిలో భాగంగా అంగనవాడి కార్యకర్తలకు మనసికాభివృద్ధి ,భాషాభివృద్ధి వలన ఎలాంటి అభివృద్ధులు జరు గుతాయి అనేది రంగులు, అంకెలు, సైజులలలో గల తేడా. భాష అనేది పాటలు, కథలు, కబుర్లు చెప్పడం ద్వారా అభివృద్ధి చెందుతుందని డి ఆర్ పి ఎస్ లు గుడారం అంకయ్య, రాజేష్, సూపర్వైజర్ నాగమల్లేశ్వరి, ప్రధానోపాధ్యాయులు పి.విజయ భాస్కరరెడ్డి తెలియజేశారు.

# ప్రమాదాల నివారణకు డ్రోన్‌ల వినియోగం పెంచాలి: డిజిపి



బాపట్ల, మేజర్‌న్యూస్: డ్రోన్ల వాడకం మరింతగా పెంచాలని, మహిళా సంరక్షణ మీద ఎక్కువ దృష్టి సారించాలని, రోడ్డు ప్రమాదాలను తగ్గించే విధంగా ముందడుగు వేయాలని రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. గురువారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో అన్ని జిల్లాల ఎస్పీ ఆపై స్థాయి అధికారులతో మాట్లాడారు. ఎస్పీ తుషార్ డూడి పాల్గొని అనేక విషయాల మీద చర్చ జరిపారు. అనంతరం జిల్లా ఎస్పీ జిల్లాలోని అధికారులకు పలు అంశాల మీద దిశ నిర్దేశం చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డిజిపి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగిందని, శాంతి భద్రతలు అమలు పరచడంలో నూతన ఆవిష్కరణ గురించి త్వరలో జరగనున్న శివరాత్రి ఉత్సవం గురించి మహిళలకి ఏ విధంగా భద్రత పెంచాలి అనే విషయాల గురించి, రోడ్డు యాక్సిడెంట్లను ఏ విధంగా తగ్గించాలి అనే విషయం గురించి పెండింగ్ కేసులను పరిష్కరించే విషయాల గురించి, డ్రోన్ల వాడకం గురించి చర్చించినట్లు తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ రానున్న లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేటట్లు చూసి తద్వారా కక్షిదారులకు న్యాయం చేయాలని, రోడ్డు ప్రమాదాలు తరచూ జరుగుతున్న ప్రదేశాలను గుర్తించి అక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఐ ఎస్ ఐ మార్క్ ఉన్న హెల్మెట్ లోనే ధరించే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, కొత్త చట్టాల మీద సిబ్బందికి అవగాహన కల్పించాలని, డ్రోన్లను విరివిగా వాడుతూ పట్టణ ప్రాంతాల్లో ట్రాఫిక్ ప్రాంతాల్లో వాటి సేవలు ఉపయోగించుకోవాలని, పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతన పూర్తి చేయాలనీ, మహిళలు ఎక్కువగా నివాసం ఉండే ప్రాంతాల్లోనూ గర్ల్స్ హాస్టల్ ప్రాంతాల్లోనూ ఖచ్చితంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేపించి దాన్ని కమాండ్ కంట్రోల్ కు అనుసంధానం చేయాలని, పెండింగ్ లో ఉన్న ఎన్ డి పి ఎస్ కేసుల్లో దర్యాప్తు పూర్తి చేయాలని, ఎక్కువకాలం పెండింగ్ ఉన్న కేసులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, సి సి టి ఎన్ ఎస్ లో ఎప్పటికప్పుడు డేటాను అప్లోడ్ చేస్తూ ఉండాలని పోలీస్ స్టేషన్లో అమర్చిన సీసీ కెమెరాలు కచ్చితంగా పనిచేసే విధంగా ప్రతిరోజు చూసుకోవాలని రానున్న శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ సిబ్బందిలో హెూంగార్డు నుండి అధికారి స్థాయి వరకు ఎవరైనా ఆసక్తి కనపరిస్తే అధునాతన ఆవిష్కరణలకు సంబంధించి పోలీస్ శాఖలో వాటి ఉపయోగాల గురించి వారికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అప్కాస్ రద్దు పరుస్తూ మున్సిపల్ శాఖనే ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగ కార్మికుల బాధ్యత ఉంటుందని స్పష్టంగా ప్రభుత్వం ప్రకటించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఎఐటియుసి అనుబంధం) ఆధ్వర్యంలో గురువారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆప్కాస్ రద్దు పరుస్తూ మున్సిపల్ శాఖనే ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగ కార్మికుల బాధ్యత ఉంటుందని చెప్పినప్పటికీ స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో అయితే వీటిని ప్రవేట్ వ్యక్తులకు అంటే బడా కంపెనీలకు వారి ఏజెన్సీలకు అప్పజెబుదామనే మంత్రి వర్గ సభ్యుల అభిప్రాయాలు పత్రికల్లో ప్రకటించడం పై కార్మికుల ఆందోళనలో ఉన్నారని అన్నారు .ఫిబ్రవరి 24 నుంచి మార్చి 10 వరకు జరగనున్న అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రభుత్వం దృష్టికి కార్మికుల సమస్యలు తీసుకెళ్లి తగు పరిష్కారం చూపాలని స్థానిక ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. అవుట్సోర్సింగ్ పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఇంజనీరింగ్ కార్మికుల వేతనాల పెంపుకై గత సమ్మెలో నాటి ప్రభుత్వంతో అంగీకారమైన అగ్రిమెంట్ మేరకు వేతనాలు పెంచి ఇవ్వాలన్నారు. పట్టణ జనాభా ప్రాతిపదికన కార్మికులను పెంచి ఇంజనీరింగ్ ఒప్పంద సిబ్బందికి సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని ఆయన కోరారు. ఈ కార్యాక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాయకులు షేక్ నాసర్ వలి, చియాద్రి అశోక్,ఆలూరి కోటయ్య,గంగవరపు కిరణ్, చంద్రమోహన్, సుబ్రహ్మణ్యం, శేషయ్య, షేక్ మస్తాన్, మధు తదితరులు పాల్గొన్నారు.

# వెలుగొండకు రూ.2వేల కోట్లు కేటాయించాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: మార్చి నెలలో జరిగే రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో వెలుగొండ ప్రాజెక్టుకు రూ 2 వేల కోట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో కనిగిరి ఆర్డీవో కార్యాలయం వద్ద రైతులు ధర్నా నిర్వహించారు. తహసీల్దార్ ఏవి రవిశంకర్‌కు వినతిపత్రం అందజేశారు.ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు పిల్లి తిప్పారెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన పశ్చిమ ప్రకాశంలో ప్రజల ఆకాంక్ష నెరవేర్చి ఏకైక ప్రాజెక్టు వెలుగొండ ప్రాజెక్ట్ అని ఈ ప్రాజెక్టుకు ఈ సంవత్సరం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో 2000 కోట్లు కేటాయించి వచ్చే సంవత్సరం బడ్జెట్ సమావేశంలో మరో రెండు వేల కోట్లు కేటాయిస్తే మొత్తం నాలుగు వేల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి సకాలంలో ఖర్చు చేస్తే ప్రాజెక్టు పూర్తి అవుతుందన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పరిధిలోని శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు ఈ సమస్యపై అసెంబ్లీలో చర్చకు పట్టు పట్టి నిధులు సాధించడం కొరకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదకరమైనటువంటి ఫ్లోరిన్ నీళ్లు తాగి ప్రజలు రోగాల పాలవుతూ డయాలసిస్ చేయించుకుంటూ మరణిస్తున్నారన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పేరు చెప్పి ఓట్లు దండుకోవటం తప్ప ప్రాజెక్టు కోసం కృషి చేయడంలో పాలకులు విఫలమవుతున్నారన్నారు. త్రాగునీరు సాగునీరు సాధన కోసం ప్రాజెక్టు పూర్తి అయ్యేంతవరకు దశలవారీగా పోరాట కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిసి కేశవరావు, నరేంద్ర, ఎస్కే బషీర, శాంత కుమారి, ప్రసన్న, జి.శ్రీను, ఎం.మాలకొండయ్య, గుంటక శ్రీరాములు, నాగిరెడ్డి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## 9 మద్యం సీసాలను స్వాధీనం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల గిద్దలూరు రూరల్ మండలం కృష్ణంశెట్టిపల్లి గ్రామంలో ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించారు. ఎక్సైజ్ అధికారులు అనధికారికంగా మద్యం కలిగి ఉన్న ఒక వ్యక్తిని అదుపులోనికి తీసుకొని అతని దగ్గర ఉన్న 9 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అతని పై అధికారులు కేసు నమోదు చేశారు.

## ఆలపాటి గెలుపు యువత భవితకు మలుపు: బిఆర్కే



నిజాంపట్నం, మేఘన్యూస్: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు మరియు శివప్రసాద్ సారథ్యంలో ఉమ్మడి కృష్ణా, గుంటూరు, పట్టభద్రుల ఎన్డీఏ కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ పోటీ చేయుచున్న సందర్భముగా ఆయన విజయాన్ని కాంక్షిస్తూ అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని బావాజీ పాలెం పంచాయితీలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మిడి మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన జరుగునున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మన కూటమి అభ్యర్థి అయిన ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కి మన అమూల్యమైన ఓటు ప్రాధాన్యత 1 నీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఎదురుగా బాక్స్ లో ఒక అంకెను వేసి ఉమ్మడి కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ పాలెం పంచాయితీ క్లస్టర్ ఇంచార్జ్ బొమ్మిడి రామకృష్ణ మరియు 136 బూత్ కన్వీనర్ కాటూరి శ్రీరామ్ మూర్తి, పార్టీ నాయకులు ఎస్కే మేరా, గాలి మురళీకృష్ణ, బలగాని సాంబశివరావు, బడుగు శ్రీనివాసరావు (బుజ్జి), కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వివాదాస్పద స్థలం పరిశీలన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పంచాయతీలోని వివాదాస్పదంగా కోర్టులో ఉన్న సర్వేనెంబర్ 126/3 నందు సుమారు 0.18సెంట్లుగల స్థలానికి సంభందించి సమస్యను గురువారం కనిగిరి ఆర్డీఓ జి.కేశవర్ధనరెడ్డి,తహశీల్దార్ డి.మం జునాథరెడ్డి పరిశీలించారు. వివరాలకు సిఎస్ పురం పంచాయతీలో సర్వేనెంబర్ 126/3లోని సుమారు 0.18సెంట్లు స్థలం గత కొన్ని సంవత్సరాలుగా గ్రామానికి రాయిని వెంకటేశ్వర్లుకు చెందిన కుటుంబపెద్దల అనుభవంలో ఉండి గేదెలు, గడ్డిదొడ్లు వేసుకుని ఉపయోగించుకుంటూ అట్టిస్థలంపై పూర్తిహక్కులు ఉండగా సిఎస్ పురం పట్టణానికి చెందిన గంగణపల్లి ఖాదర్ బాషా, గంగనపల్లి కొండస్వామి అను ఇరువురు అన్నదమ్ములు స్థలం మాకుచెందినదని స్వాధీనం చేసుకోవడంతో ఇరువర్గాలు ఒకరిపై ఒకరు స్థానిక పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేసుకోవడంతో ఇరువురు కోర్టు లో వేశారు. వివాదాస్పదంగా ఉన్నటువ ంటి స్థలానికి సంభందించి రికార్డులు రెవెన్యూ అధికారులు పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేశవర్ధనరెడ్డి వెంట తహశీల్దార్ మంజునాథరెడ్డి, మండల సర్వేయర్, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి, స్థానిక నాయకులు ఉన్నారు.

# వివిధ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం

బాపట్ల మేజర్ న్యూస్: తాగునీటి చెరువులన్నిటిని యుద్ధ ప్రాతిపదికన నింపాలని, సాగునీటికి వారాబంది విధానం అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత 11 శాఖల అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. శ్రీశైలం డ్యాంలో నీటి నిల్వలు తగ్గుముఖం పట్టడంతో బాపట్ల జిల్లాకు నీటి విడుదల మార్చి 15వ తేదీ నాటికి నిలిచిపోతుందని కలెక్టర్ చెప్పారు. మరో విడతగా ఏప్రిల్ మాసంలో నీరు వస్తుందన్నారు. కృష్ణా పశ్చిమ డెల్టా క్రిందనున్న 78 చెరువులు, ఎన్ ఎస్ పి పరిధిలోని ఆర్డబ్ల్యూఎస్ చెరువులన్నిటిని నీటితో నింపాలన్నారు. రానున్న వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు ప్రణాళికతో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సాగునీటికి పూర్తిస్థాయిలో నీరు విడుదలయ్యే పరిస్థితి లేనందున ఈనెల 28వ తేదీ నుంచి వారాబంది విధానం అమలు చేయాలన్నారు. తక్షణమే రైతులందరికీ ఈ సమాచారాన్ని చేరవేయాలన్నారు. ముఖ్యంగా అద్దంకి నియోజక వర్గంలోని రైతులందరికీ అవగాహన కల్పించేలా ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. పశ్చిమ డెల్టా కింద 132 టీఎంసీలు విడుదల లక్ష్యం కాగా ఇప్పటికే 158 టీఎంసీలు విడుదల అయ్యాయన్నారు. మరో 28 టీఎంసీల నీరు జిల్లా అవసరాలకు కావాలని ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉండే జలవనులను రైతులు వృధా చేయకుండా సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని వివరించారు. జిల్లాలో 332 లస్కర్ పోస్టులు ఉండగా, ప్రస్తుతం 59 మంది పనిచేస్తున్నారని, తాజాగా ఎన్సెస్పి కింద 40లస్కర్లను ఏర్పాటు చేశామన్నారు. కె డబ్ల్యు డి కింద మరి కొంతమందిని నియమించామన్నారు.



సాగునీటి కాల్వల మరమ్మతుకు తాజాగా ఎస్ డి ఎం ఎఫ్ కింద 119 పనులకు రూ.10.68 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని జిల్లా కలెక్టర్ చెప్పారు. మరో 12 పనుల కొరకు రూ.3.29 కోట్ల నిధులు మంజూరు అయ్యాయన్నారు. తక్షణమే పనులు చేపట్టడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎత్తిపోతల పథకాల మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలన్నారు. సాగునీటి కాల్వల మరమ్మతు పనులు వేసవి కాలం ముగిసేలోపు పూర్తయ్యేలా ప్రణాళికబద్ధంగా అధికారులు పనిచేయాలన్నారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి అదనపు ధరలతో అక్రమ విక్రయాలు చేస్తే అధికారులు తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆదేశించారు. డికాయ్ ఆపరేషన్ చేపట్టాలన్నారు. 46,289 మెట్రిక్ టన్నుల యూరియా ఎరువులు జిల్లాకు వచ్చాయని, 12,531 మెట్రిక్ టన్నుల ఎరువులు రైతుల కొరకు అందుబాటులో ఉంచామన్నారు. బయట మార్కెట్లో వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారనే ఫిర్యాదులపై తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని ఆదేశించారు. అప్పటికప్పుడు అన్ని మండల తహసిల్దార్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. 40 కేజీల యూరియా బస్తా ధర రూ.256.50 లను ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆ ధరకు మించి విక్రయాలు చేస్తే సదరు వ్యాపారులపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. అన్ని మండలాలలో యుద్ధ ప్రాతిపదికన తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఎరువుల కేటాయింపు, నిల్వలపై దస్త్రాలను పరిశీలన చేయాలన్నారు. అక్రమాలకు పాల్పడుతున్నట్లు గుర్తిస్తే తక్షణమే కేసులు నమోదు చేయాలన్నారు. ప్రస్తుతం రబీ సీజన్ లో 3,25,982 ఎకరాల పంట సాగుతుందని వివరించారు. 80,360 పంది రైతుల ఏపీఎఫ్ఆర్ నమోదు కాగా, మిగిలినవి తక్షణమే పూర్తి చేయాలన్నారు. మార్క్ ఫెడ్ కి కేటాయించిన ఎరువులు, పురుగుమందుల వివరాలు, నిల్వలపై నివేదిక ఇవ్వాలన్నారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో 57,818 మంది రైతులు 71,204 ఎకరాలను సాగు చేస్తున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతిని మరింత ప్రోత్సహించాలన్నారు. కాషాయాల తయారీ యూనిట్ లు మంజూరు చేయాలన్నారు.ఉపాధి హామీ పనులలో అక్రమాలు జరిగితే సహించేది లేదని కలెక్టర్ చెప్పారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు పనులు చేయాలన్నారు. నిరుపేదలకు ఉపాధి చూపడమే ప్రధాన లక్ష్యం అన్నారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు, డ్వామా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలోనే బాపట్ల జిల్లా 16వ స్థానం నుంచి నాల్గోవ స్థానానికి చేరుకోవడం పై అభినందించారు. సాగు కాల్వల మరమ్మత్తు పనులకు ఉపాధి హామీ పనులు అనుసంధానం చేయాలన్నారు. పల్లె పండుగ పనులు జాప్యం చేయరాదన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణాలలో లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు.అమృత ధార పనులు వేగంగా చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. జలజీవన్ మిషన్ పనులు సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. 2.16 లక్షల గృహాలకు ట్యాప్ కనెక్షన్లు ఇవ్వాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న 22,220 గృహాలకు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. సామాజిక మరుగుదొడ్లు 406 లక్ష్యం కాగా, 211 పూర్తి అయ్యాయన్నారు. మిగిలినవి త్వరలో పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మురికి కాల్వల వ్యవస్థ నిర్మాణం కోసం రూ.1,226 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిమన్నారు. జిల్లాకు కొత్తగా 22 విద్యుత్ సబ్ స్టేషన్లు నిర్మించడానికి ప్రతిపాదనలు పంపామన్నారు. సూర్యఘర్ కింద సౌర వైద్యుత్ యూనిట్ లు ఏర్పాటు చేయాలన్నారు. గుంతల రహిత రహదారుల నిర్మాణానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నిర్లిప్తంగా పనిచేసే వారిని తొలగించాలన్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పటికీ అధికారులకు కనిపించడం లేదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు-బాపట్ల ప్రధాన మరమ్మతు పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. గుత్తేదారులు సరిగా పని చేయకపోతే మార్చాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్య అభివృద్ధికి మూడవరోజు జ్ఞానజ్యోతి శిక్షణ తరగతులు



జరుగుమల్లి, మేజర్న్యూస్: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మూడవరోజు గురువారం జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమంపై అంగన్వాడీ కార్యకర్తల కు జరుగుతున్న కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంతో దోహదపడతాయని ఎక్కడ నేర్చుకున్న విషయాలు అంగన్వాడి వర్కర్లందరూ వారి సెంటర్లో అమలు జరపాలని వారికి పలు సూచనలు ఈ శిక్షణలో ఇవ్వడం జరిగిందన్నారు. అంగన్వాడి లలో ఆట ఆదారీత అభ్యస నా పిల్లల అభ్యసనములలో తల్లిదండ్రులు కమ్యూనిటీ భాగస్వామ్యం విద్యా విధానాలు అంగన్వాడిలో తీసుకువచ్చిన జాగ్రత్తలు ఈ శిక్షణలో ఇవ్వడం జరిగిందన్నారు. ఆయాల పనితీరుతోనే ప్రభుత్వానికి కార్యకర్తలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కేంద్రం వద్దకు వచ్చిన చిన్నారిని ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం మూడున్నర గంటల వరకు ఉంచుకోవాలన్నారు. తల్లిదండ్రులలో భరోసా కల్పించేందుకు మాత్రమే ఇది సాధ్యమవుతుందన్నారు. తల్లిదండ్రుల్లో అంగన్వాడి కేంద్రంపై ప్రధానంగా నమ్మకం కలిగించే విధముగా విధులు చేపట్టాలన్నారు తల్లిదండ్రులు ఎవరు మధ్యలో చిన్నారులను ఇళ్లకు తీసుకుని ఎలా రాదన్నారు. సమయం పాలన పౌష్టికాహారం పాలు గుడ్డు వంటివి అందిస్తున్నటువంటి చిన్నారులు ఎక్కువసేపు కేంద్రం వద్దనే ఉంటారన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బ్రహ్మయ్య, నాగేశ్వరరావు, ఎల్.విజయ పాల్గొన్నారు.

# శ్రీశైలానికి 24 గంటలూ అనుమతి




పెద్ద దోర్నాల, మేజర్న్యూస్: శ్రీశైలం వెళ్లే యాత్రికులకు ఈనెల 24 నుండి 28వ తేదీ వరకు అనుమతి ఇచ్చినట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. ఆ తేదీ నుంచి శ్రీశైలానికి 24 గంటలు అనుమతి. దేశంలోని అత్యంత శైవ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన శ్రీశైల మల్లికార్జున పుణ్యక్షేత్రంకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి కాకుండా పొరుగున ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్, రాజస్థాన్ తదితర ప్రాంతాల నుండి భక్తులు వేలాది సంఖ్యలో నిత్యం దర్శించుకుంటారు. అలాగే మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని లక్షలాది మంది భక్తులు 40 రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో శివమాలను ధరించి శివరాత్రి పర్వదినాన శ్రీశైల మల్లన్నను దర్శించుకుని మాల విరమణ ప్రత్యేక పూజలు చేస్తుంటారు. వాహనాలలో వెళ్లే భక్తులు కొందరైతే.. మరికొంతమంది భక్తి పరవశంతో వందలాది కిలోమీటర్ల కాలినడకన ప్రయాణం చేసి శ్రీశైల మల్లన్నను దర్శించుకునే ఆనవాయితీ కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో శ్రీశైలం వెళ్లే యాత్రికులకు భక్తులకు నల్లమల అటవీ ప్రాంతం రిజర్వ్ టైగర్ జోన్ లో ఉండడం వలన రెండు తెలుగు రాష్ట్రాల అటవీ శాఖ అధికారులు భక్తులు, యాత్రికుల సౌకర్యార్థం కోసం రిజర్వ్ టైగర్ అటవీ ప్రాంతంలో 24 గంటలు వాహనాలు వెళ్లేందుకు నిబంధనలను తొలగిస్తూ శుభవార్త తెలిపింది. సాధారణ రోజుల్లో రెండు తెలుగు రాష్ట్రాల అటవీశాఖ అధికారులు శ్రీశైలం జాతీయ రహదారి మార్గాన రాత్రి 9 గంటల నుంచి ఉదయం 6:00 గంటల వరకు వన్యప్రాణుల సంరక్షణ నిమిత్తం ఎలాంటి వాహనాలు వెళ్లకుండా ఆంక్షలు అమలు చేస్తున్నది.

**24వ తేదీ నుండి 28వ తేదీ వరకు శ్రీశైలానికి 24 గంటలూ అనుమతి.......**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల వేళ శ్రీశైలానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి వేలకొలది వాహనాల ద్వారా భక్తులు శ్రీశైలం మల్లనను దర్శించుకుని వెళుతుంటారు. భక్తులకు యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులకు తలెత్తకుండా ఉండేందుకు . ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకున్నామని. అటవీశాఖ అధికారులు తెలిపారు.

దోర్నాల వైపు నుంచి వచ్చే వాహనాలకు ఈనెల 24 నుంచి 28 వరకు అటవీ శాఖ చెక్పోస్టులో 24 గంటలు అనుమతించనున్నామని తెలిపారు.

# బాపట్లలో నూతన ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ జిల్లా కార్యాలయం

బాపట్ల, మేజర్న్యూస్: బాపట్ల పట్టణం విజయలక్ష్మి పురం లో ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ , సర్టిఫికేషన్ జిల్లా బ్రాంచ్ కార్యాలయాన్ని జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ గరికపాటి ప్రభాకర్ రావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రావు మాట్లాడుతూ ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ , సర్టిఫికేషన్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందించింది అని, జిల్లాలో ఉన్న హోటల్స్, రెస్టారెంట్లు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు,కిరణా దుకాణాలు, మాంసం విక్రియ దుకాణాలు, స్వీట్ షాపులు వారు శిక్షణ తీసుకొని సర్టిఫికేషన్ పొందాలని కోరారు. బిజినెస్ డెవలప్మెంట్



కస్టమర్లకు క్వాలిటీ, హెల్త్ ఫుడ్ ఇవ్వగలిగే కెపాసిటీని పెంపొందించటమే ఎఫ్ ఓ ఎస్ టి ఏ సి ముఖ్య ఉద్దేశమని తెలిపారు. జిల్లా అధికారి దేవరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం ఫుడ్ మేకర్ శిక్షణ తీసుకోవాలని కోరారు. ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ప్రణీత్ మాట్లాడుతూ ఎఫ్ ఓ ఎస్ టి ఎస్ సి శిక్షణ పొందడం వలన ఆహార సంబంధిత వ్యాధుల నుంచి మనుషులను కాపాడుకుంటూ, కల్తీ ఆహారాన్ని గుర్తించటం, శుభ్రత పరిశుభ్రత నైపుణ్యాన్ని తెలుసుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఫుడ్ సేఫ్టీ ట్రైనర్ కలకండ ప్రవీణ్ కుమార్, బాపట్ల బ్రాంచ్ మేనేజర్ నవీన్, కిరణా అసోసియేషన్ సెక్రెటరీ దిలీప్, ఫ్యాన్సీ అసోసియేషన్ సెక్రెటరీ శ్రీనివాస్,రాధాకృష్ణ, నాగేశ్వరరావు, మువ్వ శ్రీనివాస్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికై ఏ.పి.టి.ఎఫ్ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయండి

### ఏపిటీఎఫ్ ప్రెసిడెంట్ యాకోబు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలో దీర్ఘకాలికంగా పెండింగు లో వున్న ఉపాధ్యాయుల సామూహిక, వ్యక్తిగత సమస్యల పరిష్కారాలకై ఏపీటీఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీన శనివారం ఒంగోలు డీఈవో కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏపీటీఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ ఉపాధ్యక్షులు బి.శేషారావు,స్టేట్ కౌన్సిలర్ మాకినేని శ్రీనివాసులు, చీమకుర్తి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జె.యాకోబు, ఏ.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలపై పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా, ఇంతవరకూ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. పదోన్నతి పొందిన ఉపాధ్యాయుల సర్వీస్ రెగ్యులరైజేషన్, ప్రొహిబిషన్ డిక్లరేషన్ ఉత్తర్వులు ఇవ్వాలని 2008 తెలుగు పండిట్ల అప్రూవ్డ్ సీనియార్టీ లిస్టు, 1996, 1998, 2002, 2014 ఎస్జిటీల సీనియార్టీ లిస్టు ఇవ్వాలని, కొందరు ఉపాధ్యాయుల వ్యక్తిగత సమస్యలు సైతం పరిష్కరించాలని కోరుతూ ధర్నాకు సమాయత్తమౌతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 22న నిర్వహించే ధర్నా కార్యక్రమంలో చీమకుర్తి మండలంలోని ఏపిటిఎఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయుల తో పాటు జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## జడ్పీ చైర్మన్ వెంకాయమ్మ ను సన్మానించిన వైకాపా రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి



పొదిలి, మేజర్‌న్యూస్: జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ ను గురువారం మోహికాప రాష్ట్ర కార్యదర్శి గా నియమితులైన కెవి రమణారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి, బొకే అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై ఎంతో నమ్మకంతో వైకాపా రాష్ట్ర కార్యదర్శి పదవి అప్పగించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో పార్టీ బలవటానికి తనకు శక్తికి మించి కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ఆయన వెంట కంభం మాజీ ఏఎంసీ చైర్మన్ వై వెంకటేశ్వర్లు, మంగాపురం సర్పంచ్ ప్రకాష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## విజన్ బిల్డింగ్‌పై శిక్షణ



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండల సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం గ్రామ సంఘం అధ్యక్షులకు ఏపిఎం తూమాటి రాజారావు విజన్ బిల్డింగ్ మీద శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటిగా వివో అధ్యక్షులు అందరినీ టీమ్స్‌గా చేసి వారి కుటుంబంలో జరిగిన ఒక సంతోషకరమైన విషయం మరొకటి బాధ కలిగించినటువంటి విషయం గురించి ఒకరికొకరు తెలియజేశారు. అనంతరం పేదరికం అంటే ఏమిటి అనే సబ్జెక్టు మీద గ్రూప్ డిస్కషన్ చేయించి చార్టు పైన రాయించి పేదరికం గురించి ప్రజెంటేషన్ చేశారు. అలాగే పేదరికం నుండి ఎలా బయటకి రావాలి అనే విషయంపై అధ్యక్షులు అందర్నీ ఐదు టీములుగా చేసి చార్ట్ పైన పేదరికం నుండి బయటపడడానికి తీసుకోవలసిన మార్గాల గురించి చార్ట్‌పై రాయించి ప్రజెంటేషన్ చేయించడం జరిగింది. అలాగే ఆదర్శ గ్రామంలో ఉండవలసిన సౌకర్యాలు గురించి ఒక్కొక్క సభ్యురాలు నడిగి తెలుసుకోవడం జరిగింది.

ముఖ్యంగా విద్య, వైద్యం, వ్యవసాయం, మౌలిక వసతులు,జీవనోపాదులు మొదలగు విషయాల గురించి అందరి సభ్యులతోటి డిస్కషన్ చేయడం జరిగింది.చివరిగా ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన విషయాలను మరొకసారి వివో అధ్యక్షులు నుంచి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిసి పేరయ్య అకౌంటెంట్‌లు మల్లేశ్వరి, అంకిత ,గ్రామ సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

## యానాదులపై పెట్టిన అక్రమ కేసులను ఖండించిన ప్రజా సంఘాలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలం దేవరపాలెం పంచాయతీ బక్కిరెడ్డి పాలెం యానాది కాలనీ సందర్శించిన ప్రజా సంఘ నాయకులు.. యానాదులైన కోమరిగిరి వెంకటేశరమ్మ, చలంచర్ల దుర్గ, చెవూరి సుబ్బయమ్మ, అను యానాది మహిళలు ను అదే గ్రామం కి చెందిన అగ్ర కులస్థులు ఐనా ఇస్తాలముడి సుబ్బులు, నాగలక్ష్మి, తిరుపతమ్మ 14వ తేదీ సాయంత్రం సమయం లో కారం పొడి పైట కొంగు లలో పోసుకొని కర్రలు తీసుకొని యానాది కాలనీలో ఉన్న వారి కుటుంబం పై కళ్లలో కారం చల్లి కర్రలు తో దాడి చేసి విషయాన్ని వారి ద్వారా తెలుసుకున్నారు. ప్రజాసంఘ నాయకులు ఈ సంఘటనను తీవ్రంగా ఖండించారు. దాడి చేసిన అగ్రకులస్తులను వెంటనే అరెస్టు చేయాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు. యానాదుల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే తొలగించి యానాదులు దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ప్రజా సంఘల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎరుకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. ఎమ్.మోహన్ కుమార్ ధర్మ ఎరుకుల,అణగారిన కులాల ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు పేరం శ్రీనివాసరావు, పాటిబండ్ల గంగయ్య,పిన్నిక శ్రీనివాసరావు, చింతలపాలెం



యలమంద బాబు, ఇస్తార్ల శంకర్ బహుజన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దాసరి రవి,మ, నాయకులు గంటనపల్లి పోతురాజు,గిరిజన సంఘం శీలం ఆదినారాయణ, ఎమ్మార్పీఎస్ నాయకులు బక్క రాజు, స్థానిక నాయకులు గుర్తిరాజు,గిరిజన నాయకులు కోమరిగిరి నారాయణ,చలం చర్ల అంజయ్య, బాపట్ల యంగయ్య, తోకల కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో వెలుగొండ ప్రాజెక్టుకు 2500 కోట్లు కేటాయించాలి

### ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెంట్యాల డిమాండ్

పొదిలి,మేజర్ న్యూస్ : ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయినా వెలుగొండ ప్రాజెక్టుకు రాష్ట్ర బడ్జెట్లో 200 కోట్లు నిధులు కేటాయించి, వచ్చే సీజన్ నాటికి నీరు విడుదల చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పెంట్యాల హనుమంతరావు కోరారు. గురువారం ఏపీ రైతు సంఘం కార్మిక ప్రజా సంఘాల పిలుపుమేరకు స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమంతరావు మాట్లాడుతూ వెనుకబడిన పశ్చిమ ప్రకాశం ఆశాజ్యోతి అయిన వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయడంలో కాంగ్రెస్, టిడిపి, వైసిపి ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వచ్చాయన్నారు. ఎన్నికల సమయంలో కేవలం ఓట్ల కోసం వెలుగొండ ప్రాజెక్టును ఉపయోగించుకొని పూర్తి చేయటం లేదని విమర్శించారు. ప్రభుత్వం చెబుతున్నట్లుగా రెండు సంవత్సరాల్లో ప్రాజెక్టు పనులు పూర్తి కావాలంటే ప్రభుత్వం ప్రవేశపెట్టే రాష్ట్ర బడ్జెట్లో 2000 కోట్లు కేటాయించి ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ పొదిలికి మరోసారి అన్యాయం జరగకుండా ఉండాలంటే మండల మొత్తాన్ని వెలిగొండ ప్రాజెక్టు పరిధిలో చేర్చాలన్నారు. అలాగే నగర పంచాయతీ పరిధిలో త్రాగు వాడుక నీటి సమస్య



పరిష్కారానికి పొదిలి పెద్ద చెరువును సాగర్ నీటిని నింపే పనులకు నిధులు కేటాయించాలని కోరారు.

కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం పొదిలి మండలం నాయకులు ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి, కె పేరిరెడ్డి ,బి శ్రీనివాసులు, కె శేషగిరి, టీ నర్సయ్య ,సిఐటియు నాయకులు డి కోటేశ్వరరావు, ఆర్ తిరుపతయ్య, చెన్నకేశవులు, సుబ్బయ్య , ఫన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఏ బాదుల్లా, షేక్ మదర్ వలి తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికతో కూడిన విద్యతోనే నైపుణ్య, అభివృద్ధి సాధ్యం : ప్రొ. డా:బెల్లంకొండ రాజశేఖర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని అంబేద్కర్ భవనంలో భీమ్ ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఓరియంటేషన్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ ఆఫ్టర్ గ్రాడ్యుయేషన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు యం. ఆదినారాయణ ఈ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో కెరియర్ కౌన్సిలర్‌గా సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడారు. ప్రతి విద్యార్థి కోడా ప్రాథమిక దశలోనే తన భవిష్యత్తుకి సంబంధించిన ప్రణాళిక చేసుకోక పోవడం వలన డిగ్రీ చదువుతున్నటు వంటి విద్యార్థులు సరైనటువంటి నైపుణ్యాలు లేక జీవితంలో ఉద్యోగ అవకాశాలు పొందలేకపోతున్నారు. అంతేకాకుండా చాలామంది ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా పెట్టుకొని సాధించలేని స్థితిలో సమయాన్ని వృధా చేసుకొని నిస్సహాయులుగా ఉండిపోతున్నారున్నారు ప్రస్తుత రోజుల్లో ప్రభుత్వ రంగ ఉద్యోగాల కన్నా ప్రవేటు రంగంలోనే ఎక్కు ఎక్కువ అవకాశాలు ఉన్నాయంటూ ప్రతి యువకుడు కూడా ఇన్నోవేటివ్‌గా ఆలోచిస్తూ ఎంట్రప్రినియర్ గా ఎదగాలంటూ విద్యార్థులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ యంఎస్ఎస్ అశోక్ బాబు,




పంచాయతీ రాజ్ ఇ.ఇ యర్రమాల కోటేశ్వరరావు, సీనియర్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ మల్లికార్జున, భీమ్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి కోటేశ్వరరావు, భీమ్ ప్రగతి ఫౌండేషన్ జిల్లా కో ఆర్డినేటర్ అంగలకుర్తి వెంకటేశ్వర్లు, నెల్లూరు జిల్లా కోఆర్డినేటర్ కటకం మనోజ్ కుమార్ ఒంగోలు సిటీ కోఆర్డినేటర్ బీరకాయల మహేంద్ర, కృష్ణ, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఒంగోలు కోఆర్డినేటర్ గుత్తి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వాట్సాప్ మెసేజ్‌లు.. గంట తర్వాత కూడా డిలీట్

వాట్సాప్ వినియోగదారులు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న 'డిలీట్ ఫర్ ఎవ్రీవన్' ఇటీవలే అందుబాటులోకి వచ్చిన విషయం తెలిసిందే. మనం పొరబాటుగా అనవసరమైన మెసేజ్‌లను ఇతరులకు పంపిస్తే వారు చూడకముందే వాటిని తొలగించే సదుపాయం కల్పించింది వాట్సాప్. ప్రస్తుతం ఇలా మెసేజ్‌లను డిలీట్ చేయాలంటే ఏడు నిమిషాల(420 సెకన్లు)లోపే చేసేయాలి. అయితే తాజాగా ఈ ఫీచర్‌ను వాట్సాప్ అప్‌డేట్ చేసినట్లు తెలుస్తోంది. మెసేజ్‌లను 7 నిమిషాల్లోపే కాకుండా గంట తర్వాత కూడా డిలీట్ చేసుకునేలా అప్‌డేటెడ్ ఫీచర్‌ను



తీసుకొచ్చింది. అప్‌డేట్ చేసిన ఫీచర్ ప్రకారం.. మనం పంపించిన మెసేజ్‌లను 4,096 సెకన్లలోపు అంటే 68 నిమిషాల 16 సెకన్లలోపు వరకు డిలీట్ చేసుకోవచ్చు. అయితే ప్రస్తుతానికి ఈ అప్‌డేటెడ్ ఫీచర్ ఆండ్రాయిడ్ బీటా వెర్షన్ ఫోన్లలో మాత్రమే అందుబాటులోకి వచ్చినట్లు తెలుస్తోంది. త్వరలోనే ఐఫోన్ యాప్‌లలోనూ తీసుకురావాలని వాట్సాప్ యోచిస్తోంది. కాగా..వాట్సాప్ ఫార్వర్డ్ మెసేజ్ ఫీచర్‌ను కూడా పరీక్షిస్తోన్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. ఒక మెసేజ్‌ను అదే ఛాట్‌లో లేదా ఇతర ఛాట్‌ల నుంచి ఫార్వర్డ్ చేసినట్లయితే ఆ మెసేజ్ పైన 'ఫార్వర్డెడ్ మెసేజ్' అని వస్తుంది.